నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
మంగళవారం 06 జూన్ 2023 1

సమ్మె బాట పట్టిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో రేషన్ డీలర్లు సమ్మెబాట పట్టారు. ఈ క్రమంలో సోమవారం మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని 28 దుకాణాల రేషన్ డీలర్లు సమ్మెకు దిగారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. గతంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని, హమాలీ చార్జీలు భరించాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర,తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాల్లో క్వింటాల్‌కు 150 నుండి 210 రూపాయల వరకు కమీషన్ ఇస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం క్వింటాల్‌కు 70 పైసలు మాత్రమే ఇస్తున్నదని, అవి సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గౌరవ వేతనం ఇస్తామని పలుమార్లు ప్రకటించినా ఇప్పటివరకు ఇవ్వడం లేదని అన్నారు. సమ్మె బాట పడుతున్నందున ప్రజలు సహకరించాలని కోరారు. దీంతో ప్రజాపంపిణీ నిలిచిపోనుంది. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు కొండా రెడ్డి, జిల్లా నాయకులు ఆకుల శ్రీధర్ అజ్మత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో 6 గేదెలు మృతి

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం : రైతులు



నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని చక్రవర్తి పల్లి గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్ గురై ఆరు గేదెలు మతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రైతులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... చక్రవర్తి పల్లి గ్రామానికి చెందిన కడారి రాజేందర్ చెందిన గేదె ఒకటి, ఓదుల రాజిరెడ్డి కి చెందిన రెండు గేదెలు, ఎర్రం రవికి చెందిన ఒక గేదె, తోట సాంబయ్య చెందిన ఒక గేదే, భూక్య వెంకటేశ్వర్లు కు చెందిన ఒక గేదె గ్రామంలోని స్మశాన వాటిక పరిసరాల ప్రాంతాల్లో మేతకు వెళ్లాయి. ప్రమాదవశాత్తు 11 కే విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే మతి చెందాయి. గేదెల మతికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని బాధితులు తెలిపారు. లక్షల్లో నష్టపోయిన తమకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించాలని బాధితులు వేడుకున్నారు.

7న మంత్రి కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్

నవతెలంగాణ- ములుగు

7న రాష్ట్ర మున్సిపల్ ఐటీశాఖ మంత్రి కేటీ రామారావు ములుగు జిల్లాకు రానున్నారని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, తాగునీటి సరఫరాశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర గిరిజన స్త్రీ సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రులు పాత్రికేయులతో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 7న కేంద్రంలోని పలు క్రమాలకు అభివద్ధి పనుల చేయనున్నారని వివరించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి 65 కోట్ల నిధులతో నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఒక కోటి రూపాయలతో మేడారం శాశ్వత ప్రాతిపదికన 10 కోట్ల రూపాయలతో అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో 30 లక్షల నిధులతో గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేనున్నారని తెలిపారు. రామప్పలో అదే రోజు ఇరిగేషన్ డే గోదావరి జలాలకు పూజలు చేయనున్నారని తెలిపారు. రామప్ప రిజర్వాయర్ పూర్తయినా నేపద్యంలో ఇరిగేషన్ చెరువుల ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం సూచన మేరకు ఢిల్లీకి పలుసార్లు మేము వెళ్ళామని యునెస్కో గుర్తింపుకు కేటీ రామారావు ఎంతో కషి చేశారని ఆమె అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సాధన హై స్కూల్ పక్కన ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సుమారు పదివేల మందిని తరలించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం పని చేసుకోవాలని సూచించారు. బహిరంగ సభ కార్యక్రమంలో ఐకెపి మహిళలకు వడ్డీ లేని రుణాలు చెక్కుల పంపిణీ చేయనున్నట్లు అదే విధంగా గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ 125 యూనిట్లు పంపిణీ చేయనున్నారని తెలిపారు.కెటి రామారావు





పర్యటన నేపథ్యంలో జెడ్పి చైర్మన్ పార్లమెంట్ సభ్యులు జిల్లా అధికార ప్రజాప్రతినిధులు బహిరంగ సభ విజయవంతానికి పూర్తిస్థాయిలో కషి చేయాలని ఆమె కోరారు.ములుగు నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ డయాలసిస్ సెంటర్ ఇప్పటికే మంజూరు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఎండాకాలం కాబట్టి 10 గంటల లోపు ప్రజలను తరలించే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. సభ స్థలానికి 10 గంటల వరకు మీటింగ్ ఏర్పాటు చేసి విధంగా గ్రామ కార్యదర్శిలతో సమన్వయం చేసుకోవాలని డిపిఓ కు సూచించారు. ఐదు యూనిట్లు 5000 మందికి తరలించడానికి బ్యాంకు లింకేజీ శ్రీనిధి సిఎస్ సమైక్య నాయకులను మహిళలను సభా స్థలికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్దిదారులను మాట్లాడే విధంగా సంసిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కులవత్తుల విశ్వబ్రాహ్మణులు వత్తిపై ఆధారపడ్డ వడ్ల కమ్మరి వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం చేయనున్నట్లు వివరించారు. తెలంగాణ రాకముందుకు కరెంటు లేని మారుమూల పల్లెల్లో ప్రతి తండాల గ్రామపంచాయతీగా ఏర్పాటుచేసి త్రీ ఫేస్ కరెంటు రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా నిరంతరాయంగా కరెంటు సరఫరా చేస్తుందని మంత్రి అన్నారు.సభ విజయ వంతానికి ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీలు సమన్వ యంతో ప్రజలను తరలించాలని అన్నారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందంటే కేసీఆర్ డైరెక్షన్లో అధికారులు ఎంతో కషి చేస్తున్నారని వారిని సందర్భంగా అభినందించారు. రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో పెట్టుబడులు వస్తున్నాయని కేటీ రామారావు మా తెలంగాణకు ఎన్నో ఐటి కంపెనీలు తెస్తున్నారని ఆయన వివరించారు.ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇలా త్రిపాఠి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ ఇరిగేషన్ స ఈ విజయభాస్కర్ డి ఆర్ డి ఓ నాగ పద్మజ జెడ్పి సీఈవో ప్రసన్న రాణి, డిపిఓ వెంకయ్య, మత్స్యశాఖ అధికారి శ్రీపతి సర్దార్ సింగ్, పశు వైద్య అధికారి విజయభాస్కర్ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపిపిలు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్రంలో ప్రణాళిక బద్ధంగా పారిశ్రామిక విధానంతో నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్న దేశంలో ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమనీ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని లీల గార్డెన్ లో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంత్రి సత్యవతి రాథోడ్ జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాడు చీకట్లతో మగ్గిన తెలంగాణలో నేడు వెలుగుల జిలుగులతో విద్యుత్తు కాంతులతో వెలసిల్లుతుందని ఈ విజయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపేనని అన్నారు. జిల్లా కేంద్రానికి మంత్రి కేటీ రామారావు రానున్నరని తెలిపారు. తెలంగాణ రాక ముందు ఆరు గంటల కరెంటు రైతులు ఎంతో ఇబ్బంది పడే అనాటి ఉద్యమ స్మృతులను గుర్తు చేశారు. నేడుమ కరెంటు అందరి ఇంటిలో నిరంతరాయంగా ఉంటుందని అన్నారు. తాగునీరుకి, కరెంటుకు ఏ బాధ లేకుండా ఇప్పుడు 30, 40 లక్షల రూపాయల వ్యయంతో నూతన ప్రాజెక్టులు నిర్మాణం చేసి నాణ్యమైన కరెంటు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ బావుల వద్ద మీటర్లు వద్దని చెప్పి వ్యవసాయ బోరు బావులకు ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కషి అని కొనియాడారు. అనంతరం జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ ఏ రాష్ట్రమైన ప్రగతి పథంలో ముందుకు నడవాలంటే ప్రగతి విద్యుత్ సంస్కరణలు చాలా ముఖ్యమని అన్నారు. నాడు కారు చీకట్లో జీవించిన తెలంగాణ నేడు వెలుగులతో చూస్తున్నామన్నారు. అనేక విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి ముందుకు పోతున్నామన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివద్ధి సుపరిపాలన దేశమే గర్వించేలా ఉందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ త్రీఫేస్ కరెంటు సరఫరా కోసం మంత్రి నిరంతర పర్యవేక్షణ చేస్తూ వీడియో కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారని గుర్తు చేశారు. మారుమూల గ్రామాలైన ఐలాపూర్ లాంటి గ్రామాలకు త్రీ ఫేస్ కరెంటు సరఫరా చేస్తున్నామన్నారు. వినియోగదారులు ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ నాయి బ్రాహ్మణులకు రజకులకు 250 యూనిట్లు ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం సబ్సిడీ భరిస్తుందని జిల్లా విద్యుత్ శాఖ రైతు వేదికలకు కరెంట్ సరఫరా ఇస్తున్నామని వివరించారు. సమావేశం ప్రారంభంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి డిఈ నాగేశ్వరరావు విద్యుత్ ఉత్పత్తి వినియోగం నియోజకవర్గంలో అందిస్తున్న విద్యుత్ సేవల ప్రగతి నివేదిక వివరించారు. సమావేశం ముందు సాంస్కతిక సారథి కళాకారులు అలరించారు. శాస్త్రీయ నత్యాలతో చిన్నారులు అబ్బురపరిచారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి విద్యుత్‌శాఖ డిఈ నాగేశ్వరరావు ఎస్సీఈ మల్లికార్జునరావు గ్రంథాలయ చైర్మన్ గోవిందనాయక్, జడ్పిటిసి సకినాల భవాని, గై రుద్రమదేవి ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, బుర్ర రజిత సంబంధిత శాఖ అధికారులు విద్యుత్ వినియోగదారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్

నవతెలంగాణ- హన్మకొండ

మహిళా క్రీడాకారులను లైంగిక వేధింపులకు గురిచేసిన రెజ్లర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ డిమాండ్ చేశారు. బ్రిజ్ భూషణ్ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి కాళోజీ విగ్రహం వరకు టీఎస్ యుటిఎఫ్, హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా తప్పించాలని, ఎఫ్ఐఆర్ ఆధారంగా అరెస్టు చేయాలని, ఇలాంటి వేధింపుల ఘటనలు మరొకసారి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బేటి బచావో బేటి పడావో అన్న ఘనమైన నినాదం ఇచ్చిన ప్రధాని మోడీకి ఢిల్లీ నడిబొడ్డున మహిళా క్రీడాకారుల ఆర్తనాధాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశం కీర్తిని అంతర్జాతీయ వేదికలైన కామన్వెల్త్, ఒలింపిక్స్‌లో చాటిన మహిళా క్రీడాకారులకు ఇలాంటి పరిస్థితి వస్తే సామాన్య మహిళలకు ఎలాంటి న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఉభయ జిల్లాల అధ్యక్షులు తాటికాయల కుమార్, సదాశివారెడ్డి, ప్రధాన కార్యదర్శులు బద్ధం వెంకట్ రెడ్డి, పెండెం రాజు, కోశాధికారులు సజన్, కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రాజు, జిల్లా కార్యదర్శులు చంద్రయ్య, భాస్కర్ రావు, కరుణాకర్ లింగరావు, శ్రీనివాస్, రతన్ సింగ్,నరేష్, స్టాలిన్, మహిళా కన్వినర్ రేణుక ర రవూఫ్ రమేష్ శ్రీనివాస్ గుండు కరుణాకర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
తెలంగాణలో అద్భుత ప్రగతి సాధ్యమైంది
ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

అవుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరి జీవితంలో సానుకూల మార్పులు వస్తున్నాయని ప్రత్యేక రాష్ట్ర అవతరణ తదుపరి విద్యుత్ శాఖ అద్భుతమైన విజయాన్ని సాధించి నిరంతర కోతలేని విద్యుత్ సరఫరా చేస్తుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం భూపాలపల్లిలో ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో సాధించిన అపూర్వమైన విజయాలను వివరిస్తూ రూపొందించిన బుక్‌లెట్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖలో వచ్చిన పెను మార్పుల వల్ల లాభపడిన రైతులు, నాయి బ్రాహ్మణులు, రజకులు, పారిశ్రామిక వేత్తలకు అందిస్తున్న విద్యుత్తు వివరాలను అధికారులు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో రెండు సంవత్సరాలుగా మొత్తం మీద కేవలం 10 ఫిర్యాదుల వరకు వచ్చాయని తెలిపారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయడం కీలకమని, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులలో విద్యుత్ శాఖ సాధించిన విజయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గతంలో పవర్ హాలిడే లతో చిన్న మధ్య తరహా పరిశ్రమలు అనేక ఇబ్బందులు పడ్డాయని, ప్రస్తుతం నిరంతర విద్యుత్తుతో మూడు షిఫ్టులలో పనిచేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. నాయి బ్రాహ్మణులకు, రజకులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం వల్ల పెను మార్పులు సంభవించాయని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలో అద్భుత పురోగతిని సాధించడం వల్ల ప్రతి సంవత్సరం అవసరాలు పెరుగుతున్నప్పటికీ నిరంతరాయంగా సరఫరా చేయగలుగుతున్నామని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 460 కోట్ల 83 లక్షలతో విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేశామని అన్నారు. నూతనంగా ఒక 132/33 కేవి సబ్ స్టేషన్, 12 33/11 కేవి సబ్ స్టేషన్లు, 200 కిమి 33 కేవి లైన్ , 2103 కిమి ఎల్.టి లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అభివద్ధి చెందిన సమాజానికి విద్యుత్ సరఫరా కొలమానంగా ఉంటుందని, మన దేశ ప్రెసిడెంట్ సొంత గ్రామానికి ఇటీవలె కరెంట్ రావడం దేశంలో దుర్భర పరిస్థితిలను తెలియజేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇతర ప్రాంతాలకు తీర్థయాత్రలకు వెళ్లిన సమయంలో విద్యుత్ కోతలతో ఇబ్బంది పడ్డామని చెప్పారని. సీఎం కేసీఆర్ నాయకత్వం, విద్యుత్ అధికారుల నిరంతర కషి కారణంగా మన తెలంగాణలో అద్భుత ప్రగతి సాధ్యమైందని అన్నారు. గతంలో రైతులకు నాలుగు గంటల కరెంట్ సరఫరా జరిగేదని, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. పారిశ్రామికవేత్తలకు వారంలో రెండు రోజులు పవర్ హాలిడేలు ఉండటం వల్ల ఉత్పత్తి తగ్గిపోయేదని , గ్రామీణ ప్రాంతాల్లో 12 గంటల పైగా కరెంట్ కోతలతో ప్రజలు ఉక్కపోతలకు గురయ్యే వారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడం వల్ల అద్భుతంగా పంటల ఉత్పత్తి పెరిగిందని అన్నారు. కోతలేని సరఫరా కారణంగా పరిశ్రమలు మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ కార్మికులకు మరింత ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు. నూతన పరిశ్రమల స్థాపన జరుగుతుందని అన్నారు. నాయి బ్రాహ్మణ రజకుల కు కులవత్తులు చేసుకునేందుకు ప్రోత్సాహకంగా 250 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. దేశానికి ఆదర్శవంతంగా తెలంగాణ విద్యుత్ వ్యవస్థ నిలిచిందని ప్రశంసించారు. రైతులు మోటార్లకు ఆటో స్టాటర్లను తొలగించాలని, ఆధునిక విధానంలో సెల్ఫోన్ ద్వారా కూడా నియంత్రించే పద్ధతులు వచ్చాయని వాటిపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దాదాపు 97 వేల 321 కోట్లు ఖర్చు చేసి విద్యుత్ శాఖలో మాలిక వసతుల కల్పించిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో 7 వేల 778 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం నేడు 18 వేల 567 మెగావాట్లకు చేరిందన్నారు. 7500 కోట్లతో అదనపు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణ లో ఉన్న అత్యధిక విద్యుత్ డిమాండ్ 5 వేల 661 మెగావాట్ల నేడు దాదాపు 3 రెట్లు పెరిగి 15,497 మెగావాట్లకు చేరినప్పటికీ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. తెలంగాణలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 19.03 లక్షల నుంచి 27.49 లక్షలకు చేరింది, పల్లె ప్రగతి కింద 315 కోట్లతో, పట్టణ ప్రగతి కింద 102 కోట్లతో క్షేత్రస్థాయిలో విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేసినట్టు తెలిపారు. వ్యవసాయనికి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఎస్సీ, ఎస్టీ లకు 101 యూనిట్ల వరకు, నాయి బ్రాహ్మణ రజకులకు 250 యూనిట్ల వరకు విద్యుత్ సరఫరా, పౌల్ట్రీ పరిశ్రమ, పవర్ లూమ్స్, స్పిన్నింగ్ మిల్స్ మొదలగు సబ్సిడీలు కలిపి రాష్ట్ర ప్రభుత్వం గత 90 సంవత్సరాలలో విద్యుత్ సంస్థలకు 50 వేలకోట్లపైగా రాయితీ నిధులను విడుదల చేసిందన్నారు. మానవ అభివద్ధిలో కీలకమైన కొలమానం తలసరి విద్యుత్ వినియోగం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా 2014లో 1196 యూనిట్లుగా ఉన్న తలసరి విద్యుత్ వినియోగం నేడు 2140 యూనిట్లకు చేరుకుందన్నారు. ప్రస్తుతం జాతీయ తలసరి విద్యుత్ వినియోగం 1255 యూనిట్ల కంటే తెలంగాణ 71శాతం అధికంగా నమోదు చేయడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, జెడ్పి వైస్ చైర్‌పర్సన్ కె.శోభ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రమేష్ గౌడ్ , జెడ్పిటిసిలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.







మక్కలు కొనుగోలు చేయాలని ధర్నా, రాస్తారోకో

నవతెలంగాణ-కమలాపూర్

మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఐకేపీ సెంటర్‌లో రైతులు మొక్కజొన్నలు తెచ్చి పది, పదిహేను రోజులు గడుస్తున్నా గన్ని సంచులు ఇవ్వకపోవడంతో పరకాల-హుజురాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. 15 రోజుల నుండి మొక్కజొన్నలు తెచ్చి ఐకేపీ సెంటర్‌లో పోసిన వర్షానికి తడుస్తూ ఎండకు ఆరబెడుతూ రోజులు గడుస్తున్నా గన్ని సంచులు మాత్రం ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వచ్చి నచ్చచెబుతున్నారే తప్ప తమకు న్యాయం చేయడం లేదని ఆరోపించారు. మొక్కజొన్న ధాన్యానికి గన్ని సంచులు అడిగితే ఐకెపి సెంటర్ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా గన్ని సంచులు ఇచ్చి మక్కలను కొనుగోలు చేయాలని వేడుకున్నారు. సంఘటన స్థలానికి ఎస్సై సతీష్ చేరుకొని రైతుల సమస్యలను సింగిల్‌విండో చైర్మన్ సంపత్‌రావుతో ఫోన్‌లో మాట్లాడాడు. మక్కలు కొనుగోలు చేసేవిధంగా చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



బస్సు సర్వీస్‌లను పునరుద్ధరించాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ - ములుగు

ఏజెన్సీలో రద్దు చేసిన అంకన్నగూడెం బస్సు సర్వీస్‌లు అన్నింటిని యధావిధిగా నడిపించాలని సోమవారం రాయినిగూడెం బస్టాండ్ సెంటర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం ఏజెన్సీ ఏరియా నాయకులు గుండెబోయిన రవిగౌడ్ హాజరై మాట్లాడుతూ 20 రోజుల నుండి బస్సు సర్వీస్ రద్దు కావడంతో ప్రయివేట్ వాహనల్లోప్రయాణం చేస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రజలు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ఇంతకు ముందు అంకన్న గూడెం బస్సులు 11 ట్రిప్పులు ప్రయాణికులకు అనుకూలంగా వచ్చేవని అన్నారు. ఆర్టిసి ఎండిలు మారినప్పుడల్లా సమయాలు మార్చుతూ డబ్బులు సమకూరుతలేవంటూ బస్సులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రయివేట్ బస్సుతో పాటు స్పెషల్ బస్సు యధావిధిగా నడిపించాలని డిఎం, అర్ఎంలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది ఆలయ ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు, కల్తీ నవీన్, ప్రశాంత్, విక్రమ్,వజ్జ సాంబయ్య,కల్తీ వెంకటేశ్వర్లు, కోటూరి నగేష్, స్వామి కొమ్మక్క,నర్సక్క, పద్మ ,సరోజ న తదితరులు 30 మంది ప్రజలు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ -మహాముత్తారం



షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన పెగడపల్లి లో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోత్ జైచంద్ తండ్రి చంద్రు నాయక్, సోమవారం కుటుంబీకులు కూలికి పోవడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ వైర్లు అంటుకొని కాలిపోతుండగా గమనించిన గ్రామస్థులు విద్యుత్తు నిలిపివేశ్వారు. సుమారు వందమంది యువత నీళ్లతో మంటలను ఆర్పి వేశారు. జైచంద్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడని, అతన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, అందుకు నిదర్శనం కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలేనని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని జూకల్ గ్రామ శివారు బీఎస్ఆర్ ఫంక్షన్ హాలులో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణరావు, డిసిసి ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జీఎస్సార్ మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబోయే రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. రాహుల్ గాంధీ జూడో యాత్రతో దేశంలో మార్పు మొదలైందని పేర్కొన్నారు. ాష్ట్రంలో ఏం ప్రగతి సాధించారని దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఛైర్మెన్ దూడపాక శంకర్, జిల్లా నాయకుడు, సీఆర్ పల్లి గ్రామ సర్పంచ్ మోకిరాల మధువంశీ కష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రత్నం అంకుస్, స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ దబ్బెట రమేష్, స్టేట్ ఓబీసీ కో ఆర్డినేటర్ ఒరంగంటి శంకర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా కార్యదర్శి వైనాల ప్రభాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ ఓరం సమ్మయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఎంపీటీసీ దబ్బెట అనిల పాల్గొన్నారు.



విద్యుత్ ప్రగతి కార్యక్రమం చేయడం సిగ్గుచేటు : కాంగ్రెస్

దశాబ్ది ఉత్సవాల పేరుట విద్యుత్ ప్రగతి కార్యక్రమం చేయడం సిగ్గుచేటని దశాబ్ది ఉత్సవాలతొ ప్రజాధనం దుర్వినియోగం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో వ్యవసాయ భూములను సందర్శించి వేలాడుతున్న విద్యుత్ తీగలను చూసి ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే సిగ్గు లేకుండా దశాబ్ది ఉత్సవాలలో పాల్గొంటూ ఎంతో అభివద్ధి చేశామని చెప్పుకుంటూ కొత్తపేట గ్రామంలో రైతుల వ్యవసాయ భూముల్లో నిలబడితే తాకే ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు కనబడట్లేదా అని అన్నారు. విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలకు రైతులు, పశువులు తగిలి మతి చెందిన సంఘటనలు ఉన్నాయని చెప్పారు. విద్యుత్ అధికారులు రైతుల పంట చేలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించారా అని ప్రశ్నించారు.



ప్లాస్టిక్ రైతు సమాజాన్ని నిర్మిద్దాం

జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషోర్ జాదవ్

నవతెలంగాణ - ములుగు

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని, పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషోర్ జాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినత్సోవం లో భాగంగా జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషోర్ జాదవ్ సోమవారం పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కువ శాతం అడవీ ప్రాంతం ఉన్నందున అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. జిల్లాలో గల పర్యాటక ప్రదేశాలు అయిన రామప్ప, లక్నవరం, వాజేడు బొగత జలపాతం వద్ద ప్లాస్టిక్ మొత్తం 1270 కేజీలు సేకరించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దు ప్రాంతాలు అయిన వాజేడు, వెంకటాపురం, పేరూరు ప్రాంతాలకు చత్తీస్ ఘడ్ నుండి అక్రమ కలప రవాణాను నివారించడంలో అధికారులు చురుకైన పాత్ర పోషించారని అభినందించారు. పర్యాటక ప్రదేశాలలో ఉన్న చెరువులలో ప్లాస్టిక్ ను వేయడం, కాల్చి వేయడం వంటివి చేయకూడదని అన్నారు. సమీపంలోని చెత్త కుండీల వద్ద వాటిని పడవేయాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడంలో ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత పోషించాలని, పర్యావరణాన్ని కాపాడాలని, చెట్లను నరక వద్దని అన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించాలని, స్వచ్ఛమైన ఆకుపచ్చ స్వభావాన్ని ఏర్పాటుకు తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఫారెస్ట్ డివిజనల్ అధికారి జోగిండర్, ములుగు, పస్రా అటవీక్షేత్రాధికారులు డోలి శంకర్, మాధవీ శీతల్, జిల్లాలోని సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి ఫిర్యాదుపై స్పందించాలి : జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందించి, విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ మండలాల నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన 13 మంది ఫిర్యాదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. సివిల్, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, ప్రజాదివాస్ ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో, నివేదిక ఇవ్వాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్ గణేష్

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జిల్లా వివిధ శాఖ అధికారులతో కలసి నిర్వహించారు. ప్రజా దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. తిరస్కరించిన అర్జీలను సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. కాగా మొత్తం 21 దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో రెవెన్యూ శాఖకు 13, 2 బిహెచ్‌కే-3, ఇతర శాఖలకు చెందినవి 5 ఉన్నాయన్నారు. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రసూన రాణి, అడిషనల్ డిఆర్డిఓ బాలకష్ణ, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, డిసిఓ సర్దార్ సింగ్,రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, బిసి వెల్ఫర్ లక్ష్మణ్, జిల్లా పరిశ్రమ అధికారి, శ్రీనివాస్, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి, రాజా నరసయ్య, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

7న ములుగు జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన

రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో ఈనెల 7న రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను పురస్కరించుకుని చేపట్టనున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల ఏర్పాట్లను రాష్ట్ర గిరిజన,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. సోమవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇతర అధికారులతో పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలపై మంత్రి సమీక్షించారు. అక్కడ నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎలిప్యాడ్‌ను పరిశీలించారు. అనంతరం సమీకత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను సందర్శించారు. ములుగు జీపీ పరిధి మాధవరావు పల్లె వద్ద నిర్మించిన స్మశాన వాటికను పరిశీలించారు. ములుగు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయనున్న శిలాఫలకాల స్థలిని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన మోడల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. అక్కడినుండి బండారుపల్లి గ్రామ శివారులో నిర్మించే సేవాలాల్ భవన స్థలాన్ని పరిశీలించారు.



ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

ఈ నెల 7న మంత్రి కేటీఆర్ ములుగు పర్యటనను పురస్కరించుకొని చేపట్టనున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత,రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇతర అధి కారులతో పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్ర మాలపై సమీక్షించారు. మంత్రులు అధికారులకు ప్రజాప్రతి నిధులకు పలు సూచనలు చేశారు. మంత్రి వెంట జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంథాలయ చైర్మన్ గోవిందనాయక్, ఆర్అండ్‌బీ ఎస్సీ నాగేందర్‌రావు,





ఈఈ వెంకటేష్, ఇరిగేషన్ సీఈ విజయ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిడబ్లుఓ ప్రేమలత, జడ్పిటిసి సకినాల భవాని, గ్రై రుద్రమదేవి, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, తహశీల్దార్లు సత్యనారాయణ స్వామి, మంజుల, ఎంపీడీవో ఇక్బాల్, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



వేదిక ఏర్పాట్లను జెడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - వెంకటాపూర్

ఈనెల 7న ఐటీ, మున్సిపాలిటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటిస్తున్న నేపథ్యంలో ప్రఖ్యాత రామప్ప దేవాలయంలో ఏర్పాట్లు వేదిక పరిశీలన కోసం జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య ఎస్పీ గౌస్ ఆలం లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్, కలెక్టర్, ఎస్పీ, దేవాలయ ప్రాంగణం చెరువు కట్ట తూములు, ఎలిప్యాడ్, తదితర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వారి వెంట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవింద నాయక్, ఇరిగేషన్ సీఈ విజయభాస్కరరావు, ఇరిగేషన్ ఈఈ జగదీశ్, తాహసిల్దార్ మంజుల, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.



కాళేశ్వరం, సూరారం రైతు వేదిక, కాళేశ్వరం జీపీ భవనం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరం, సూరారం రైతు వేదిక, కాళేశ్వరం గ్రామపంచాయతీ అదనపు గదులను పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, పెద్దపల్లి జెడ్పి చైర్మెన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ రాకేష్ సోమవారం ప్రారంభించారు. ఎంపీపీ బన్సోడ రాణిరామారావు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి , కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి కాలేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమతానాగరాజ్, బీఆర్ఎస్ మహిళా నియోజకవర్గ ఇన్‌చార్జి కేదారి గీత బాయి, పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఎండి అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, ఉపాధ్యక్షులు చల్ల ఓదేలు, చందు, సోషల్ మీడియా ఇన్‌చార్జి దబ్బేట రవీందర్, కాళేశ్వరం ఉపసర్పంచ్ పవన్, సూరారం ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అధిక ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని జీవో -1, 42, 41 ,91 పటిష్ఠంగా అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ ఆగడాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయన్నారు. స్కూల్ 2023-2024 అకాడమి ప్రారంభం కాకముందే ఫీజులు, డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. స్కూల్ ఫీజులు పెంచుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. స్కూల్లోనే బుక్స్, యూనిఫామ్, టై, బెల్ట్ తదతరవి అన్ని తీసుకోవాలంటూ అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించకుండా ఫీజులు పెంచడం సరికాదన్నారు. సంబంధిత పాఠశాలలు, కళాశాలలు,యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండి హకీం, శేఖర్, నవీన్, కవిత, సుజాత, రజిత జ్ఞానేశ్వరి, స్రవంతి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



కాటాపూర్ పీహెచ్‌సీ సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గీ చిరంజీవి

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ పీహెచ్‌సీ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు దిగి చిరంజీవి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం వైద్యాధికారి డాక్టర్ రంజిత్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. దీంతో వైద్యులు, సిబ్బంది, రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో వేసిన మంచినీటి బోరు చెడిపోయిందని, ఇప్పటివరకు పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని మండి పడ్డారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ నిర్మించాలని తెలిపారు. 8 గ్రామపంచాయతీలకు వరప్రదాయనిగా ఉన్న కాటాపూం పీహెచ్‌సీని పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.



కోయవేల్పు జాతరలపై అధ్యయనం

నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం ఏజన్సీలోని కోయవెల్పు జాతరలపై సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు బిరస ముండా రీసెర్చ్ సెంటర్ బృందం అధ్యయనం చేసింది. వెంకటాపురం మండలంలో పురాతన కాలంలో ఏర్పడ్డ కామిని చెరువు, నలుగు బండల చరిత్ర పై అధ్యయనం చేశారు. వాటి చరిత్రను గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిరస ముండా రీసెర్చ్ సెంటర్ ఇన్‌చార్జి కొమరం జ్యోతేశ్వర్ మాట్లాడుతూ.. గోదావరి పరివాహక ప్రాంతంలో 3 నుండి 7 గొట్లకు సంబందించిన కోయ ప్రజల వేల్పు జాతరలు మొత్తం 150 ఉన్నట్టు గుర్తించినట్టు తెలిపారు. ఈ జాతరలు చరిత్రను బతికించటంలో భాగంగా అధ్యయనాలు 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. హిందు,క్రైస్తవ మతాలకు కోట్లు మంజూరు చేస్తున్న ప్రభుత్వం,ఏజన్సీ గిరిజన జాతరలపై చిన్నచూపు చూస్తుందని ఎద్దేవా చేశారు. జాతరలకు నిధులు కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో కాక నవ్య, శ్వేత, పాయం అక్షిత, అంజలి, కొమరం ధనలక్ష్మి, గొంది శేఖర్, కెమెరా మెన్ రాకేష్, గ్రామ పెద్దలు, తలపతి తిరుపతిరావు, ఉపతలపతి పరిసిక సురేంద్ర, టెంపుల్ ట్రెజర్ పరిసిక నాగేశ్వర్ రావు (టీచర్), ప్రధాన వడ్డే పర్సిక రాజు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీ కోసం కృషిచేస్తా
ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
డైరెక్టర్ సత్యనారాయణరావు
ఉత్పత్తి, ఉత్పాదకతలో సింగరేణి దూసుకెళ్తుంది : జీఎం శ్రీనివాసరావు





నవతెలంగాణ- కోల్‌బెల్ట్

గతంలో హామీ ఇచ్చినట్లు మెడికల్ కాలేజీ తీసుకొచ్చానని, ఇప్పుడు మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీ కోసం కషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి సంస్థ డైరెక్టర్ సత్యనారాయణరావు (ఈఅండ్ఎం) అధ్యక్షత వహించారు. కన్వీనర్‌గా ఏరియా బళ్లారి శ్రీనివాసరావు వ్యవహరించగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సింగరేణికి అవినాభావ సంబంధం ఉందని, సకల జనుల సమ్మెలో కార్మికులు కీలక భూమిక పోషించారన్నారు. సీఎం కేసీఆర్ వారసత్వ ఉద్యోగాల విషయంలో ఎన్నో కోర్టు కేసులు ఎదురైనా వాటిని కారుణ్య నియామకాల రూపంలో అందించడం జరిగిందని అన్నారు. సింగరేణి కార్మికులకు గతంలో ఇచ్చిన ప్లాట్లకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరుగుతున్నదని, దేశంలో తెలంగాణ సంక్షేమ కార్యక్రమాల అమలులో రెండో స్థానంలో ఉందని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే రామప్ప కాలనీకి శంకుస్థాపన చేశామని, ప్రస్తుతం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామప్ప కాలనీలో నిర్మించిన ప్రతి క్వార్టర్ కార్మికునికే చెందుతుందని తెలిపారు. అనంతరం డైరెక్టర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నదని, సంస్థ బొగ్గు ఉత్పత్తే కాకుండా విద్యుత్ ఉత్పత్తిలో కూడా శరవేగంగా ముందుకు వెళుతూ 1500 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకున్నదని అన్నారు. అతి త్వరలో 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. సీఎం కేసీఆర్, సంస్థ సిఎండి ఎన్ శ్రీధర్ మార్గదర్శకత్వంలో కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తున్నదని తెలిపారు. అంతకుముందు జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకతలో దూసుకెళ్తున్నదని అతి త్వరలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా పయనిస్తుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ 30 సర్క్యులర్లు జారీ చేసిందని, భూపాలపల్లి ఏరియాలో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును కలిగి ఉన్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నేటి వరకు 69 శాతం ఉత్పత్తి సాధించామని, ఏరియాలో ఇప్పటివరకు 1373 మంది మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్ కాగా 1259 మందికి కారుణ్య నియామక ఉత్తరులు అందించడం జరిగిందని, 98 మందికి ఏక మొత్తంలో 25 లక్షల రూపాయలు, నెలవారి భృతి 30 మందికి అందించామని వివరించారు. ఏరియాలో సింగరేణి ప్రభావిత గ్రామాలకు సిఎస్ఆర్ నిధులతో, సేవా సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ హరిబాబు, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, టీబీజీకేస్ యూనియన్ నాయకులు బడితల సమ్మయ్య, ఏఐటీయూసీ నాయకులు మోట పలుకుల రమేష్, సీఐటీయూ నాయకులు తొగరి శ్రీనివాస్, బీఎంఎస్ నాయకులు అప్పాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుత్ కోతల నుండి నిరంతరం వెలుగులకు ప్రస్థానం

ఎమ్మెల్యే గండ్ర, జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి



నవతెలంగాణ-గణపురం

కేటీపీపీ చెల్పూర్‌లో తెలంగాణ విద్యుత్ ప్రగతి నిత్య కోతల నుండి నిరంతర వెలుగులకు ప్రస్థానం అవగాహన వార్షికోత్సవాలు విద్యుత్ ప్రగతి కార్యక్రమం కేటీపీపీ చీఫ్ ఇంజినీర్ ఎం సిద్దయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి హాజరై ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉద్యోగ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రంలో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాలు చేపట్టి దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా 24 గంటల కరెంటును అందిస్తున్నారని కొనియాడారు. జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, స్థానిక సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీలు చెన్నూరి రమాదేవి మధుకర్, పొనగంటి సుధర్మ మలహలరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలుసాని లక్ష్మీ నరసింహారావు, ఎస్ఈలు, డీఈలు, ఏడీలు, ఏఈలు, ఇంజినీర్‌లు, ఉద్యోగ సంఘాల నాయ కులు, పీఏలు, జేపీఏలు, ఆర్టిజన్‌లు పాల్గొన్నారు.

కేటికే ఓ సిత్రీలో...

కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టులో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు కేటికే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి సంస్థ సాధించిన ప్రగతిని ప్రొజెక్టర్ తెరపై ప్రదర్శించారు. సీనియర్ మైనింగ్ సర్దార్ భక్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణిలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. హెడ్ ఓవర్ మెన్ మాదాసు సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవించిన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో సాగు, తాగునీరు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విజయం సాధించారన్నారు. రాబోయే కాలంలో సీఎం కేసీఆర్ నాయకత్వానికి అందరూ మద్దతు పలకాలని కోరారు. మరో సీనియర్ కార్మికుడు శంకర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత సింగరేణిలో జరుగుతున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. అనంతరం కార్మికులతో సింగరేణిలో జరుగుతున్న సంక్షేమ పథకాలను నృత్య నాటిక రూపంలో ప్రదర్శించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో తలపెట్టిన తెలంగాణ హరితహారంలో సింగరేణి ఇప్పటివరకు మొత్తం ఐదు కోట్ల 70 లక్షల 67 వేల మొక్కలు నాటడం జరిగిందని వివరించారు. సింగరేణి సంస్థ మొత్తం 1943 మంది నిరుద్యోగులకు కొత్తగా ఉద్యోగాలతోపాటు, తదితర నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు, ప్రమోషన్ ఇవ్వడం జరిగిందన్నారు. స్వరాష్ట్రంలో 14 నూతన గనులు ప్రారంభించుకోగా రాబోవు నాలుగు సంవత్సరాల కాలంలో మరో ఎనిమిది కొత్త గనులు ప్రారంభించుకునేందుకు ప్రణాళిక రూపొందించుకొని సుమారు 100 మిలియన్ టన్నుల బహుత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. సింగరేణి సంస్థ సింగరేణిలో సంక్షేమ పథకాలే కాకుండా సోషల్ రెస్పాండ్ పథకం కింద చుట్టుపక్కల గ్రామాలకు ఈ మూడు వేల కోట్లను సమీప గ్రామాల అభివద్ధికి కేటాయించామన్నారు. ప్రాజెక్టు మేనేజర్ భాను ప్రసాద్. సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి. ప్రాజెక్ట్ ఇంజనీర్ విశ్వనాథం. అధికారులు శిధిరములు. శ్రీనాథ్. మోహన్ రెడ్డి. మాదాసు సుదర్శన్. మురళీకష్ణ కష్టారెడ్డి. గని వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కష్ణ, తదితరులు పాల్గొన్నారు.



తాడిచెర్ల ఓసీపీలో హరితహారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1 లో సోమవారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాడిచెర్ల ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని అన్నారు. ఓసీపీ ఆవరణలో మొక్కలు నాటి వాటి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెడ్ చంద్రమౌళి, మైన్ మేనేజర్ కె ఎస్ ఎన్ మూర్తి, సేఫ్టీ అధికారి సురేష్ బాబు, శ్రీనివాస్, పిఆర్ఓ మల్లేష్, రామ్‌కుమార్, రవీందర్, రవికుమార్, అభిషేక్, తిలక్, సర్వోత్తమ, ఏఎమ్మార్ కార్మికులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ఎన్ జోగేందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ములుగు జిల్లా ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ఎన్ జోగేందర్ అన్నారు. సోమవారం మండలంలోని పసరలో రేంజ్ అధికారి మాధవి శీతల్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పస్రా నుండి లక్నవరం చెరువు వరకు అటవీశాఖ అధికారులు సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లక్నవరం పర్యాటక కేంద్రంలో విస్తృతంగా పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించి పర్యావరణం పై తమ బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ జోగేందర్ హాజరై మాట్లాడారు. నానాటికి పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించడం కోసం, పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ముందు సమాజానికి మనం పర్యావరణం పట్ల మన బాధ్యతల నెరవేర్చితే కొంతమేర వారిని కాపాడిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ డి శోభన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లు పి గౌతమి ఎం వేణుగోపాల్, మరియు బీట్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలం లోని వివిధ గ్రామపంచాయతీలలో 8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహణకు ముందస్తు సన్నాహాల్లో భాగంగా సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాణి బాయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ జెడ్పీ సీఈఓ రఘువరన్ హాజరై మట్లాడారు. మండలంలోని 12 గ్రామాల చెరువుల వద్ద చెరువుల పండుగ నిర్వహిస్తామన్నారు. ప్రతి గ్రామం నుండి సుమారు వంద నుండి 300 మంది హాజరు అయ్యేట్టు చూడాలని కోరాఉరు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటును మరిపించేలా ప్రభుత్వ పాఠశాలలు

విద్యాశాఖ జేడీ సరోజినీదేవి

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటును మరిపించేలా ధీటైన విద్యాబోధన అందిస్తూ మంచి ఫలితాలు తెస్తున్నాయని విద్యాశాఖ జెడ సరోజినీ దేవి అన్నారు. సోమవారం మండలంలో 2023-24 విద్యా సంవత్సరం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగపేట, మల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్లలో జరిగిన బడిబాట కార్యక్రమంలో సరోజినీ దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతిరోజు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి బడిబాట నిర్వహించాలన్నారు. ప్రతి రోజు బడిబాటలో నమోదైన విద్యార్థుల సంఖ్యను ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. మల్లూరు గ్రామంలో జరిగిన బడి బాటలో విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడిన జరోజిని దేవి ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి మల్లూరు పాఠశాలలో జాయిన్ చేయించారు. అనంతరం పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఆర్షం రాజు, ప్రధానోపాధ్యాయులు సిహెచ్.భద్రయ్య, పి.మేనక, ఐఈ కో ఆర్డినేటర్ సాంబయ్య, ఉపాధ్యాయులు అబ్బు సత్యనారాయణ, రఘు, సురేందర్, సారంగపాణి, శివకుమార్, సతీష్ కుమార్, మాధురి, పద్మావతి, మునిషా పాల్గొన్నారు

'బడిబాట' పకడ్బందీగా నిర్వహించాలి

గోవిందరావుపేట : ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని బడిబాట రాష్ట్ర పరిశీలకులు సరోజిని(జెడి) అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సరోజిని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం బడిబాట ఉపాధ్యాయ బృందాన్ని ఉద్దేశించి మాట్లాడారు. బడి ఈడు పిల్లలను బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి విఈఆర్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు విద్యార్థులకు తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు భారీ స్థాయిలో పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, సాంబయ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమమైన విద్య



నవతెలంగాణ-వెంకటాపురం


ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య అందుతుందని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి సూచించారు. బడిబాట కార్యక మంలో భాగంగా సోమవారం ఒంటిమామిడి, మహితపురం,పాఠశాలలో నిర్వ హించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదం డ్రులతో ప్రత్యేక సామావేశం ఏర్పాటు చేశారు. అనంతరం చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. జూన్ 3 నుండి 9 వరకు చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయ వంతానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ వారం మొత్తం ఇంటింటి ప్రచారం చేస్తూ బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. పాటశాల ప్రారంభం నాటికి ప్రతీ విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ను విజయవంతం చేయాలని కోరారు. ఎంఈఓ వేంకటేశ్వరరావు, నోడల్ అధికారి బి శ్రీనివాసరావు, కాంప్లెక్ ప్రదనోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ బడిబాట కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమ వారం బడిబాట కరపత్రాన్ని ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అత్యాధునిక విద్యాబోధన, ఫలితాల సాధనలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రాణిస్తున్నాయని, సాధారణ విద్యార్థులతో 10వ తరగతిలో అత్యు త్తతమైన ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. 6నుండి 10 వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో అడ్మిషన్లు జరుగుతున్నవని అన్నారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ అందజేస్తున్నారన్నారు. ఎస్‌సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం ఉందన్నారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనం, రాగిజావ, వారానికి మూడు గుడ్లు అందిస్తున్నట్టు తెలిపారు. పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, క్రీడలు,ధ్యానం వంటి అంశాలతో పాటు,వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ కనబరుస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీ రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచ్ శ్రీపతి బాపు, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు మడక మధు, ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇంటింటి సర్వే



నవతెలంగాణ-వేలేరు

జెడ్పిహెచ్ఎస్ వేలేరు పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ఇంటింటా సర్వే నిర్వహించి విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. హెచ్ఎం నాగకుమారి ఆదేశం మేరకు ప్రభుత్వ పాఠశాలలో వి ద్యార్థుల నమోదు పెంపుదలకు ఆవాసప్రాంతాలతో ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను పాఠశాలలో నమోదు చేసారు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశం మేరకు ఈనెల 3 నుండి 17 వరకు బడిబాట నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండవరోజు కార్యక్రమంలో భాగంగా 8 మంది విద్యార్థులను పాఠశాలలో నమోదు చేసారు . కార్యక్రమంలో శ్రీను విద్యానంద్, వీరయ్య, రాజన్న, పోతుల ఉమాదేవి, స్వరూప, రాధిక, తబిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను జిల్లా అడిషనల్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్‌డీఏ పీడీ ఆకవరం శ్రీనివాస్ కుమార్ దరఖాస్తులను తీసుకొని, వీటి పై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి లో మొత్తం 74 ధరకాస్తులు వచ్చాయని తెలియజేశారు. శాఖల వారిగా వాటి వివరాలు ఈడి ఎస్సీ కార్పొరేషన్-20, ఆర్డీవో హనుమకొండ -5, ఆర్డిఓ పరకాల -1, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ -1, టు బిహెచ్కె -3,తదితర శాఖల నుంచి వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమం లో డిపివో జగదీశ్వర్, ఎస్సి కార్పొరేషన్ ఈడి మాధవి లత, కలెక్టరేట్ ఏవో కిరణ్ ప్రకాష్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై బల్దియా కమీషనర్ ఆగ్రహం

పలు ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణికి వచ్చిన వినతులు పెండింగ్ ఫైల్స్ ఎందుకు క్లియర్‌చేయడం లేదనీ అధికారుల నిర్లక్ష్యంపై బల్దియా కమీషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నగరవాసుల నుండి ఆయన వినతులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగము 41, పన్నుల విభాగం 11, ఇంజనీరింగ్ విభాగం19, పబ్లిక్ హెల్త్ ,శాని టేషన్ విభాగము 7, వాటర్‌సప్లయ్ 6, విద్యుత్ విభాగము 2, మొత్తం 86 దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ విభాగాలకు చెందిన సంబంధిత అధికారులకు సత్వర పరిష్కారానికి సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఆయన బల్దియాలోని అన్ని వింగ్‌లలో పెండింగ్ ఫిర్యాదులపై సమీక్షిస్తూ ఆయా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలకు అత్యంత ప్రాధాన్యత వహించి పెండింగులో ఉండకుండా ఏ వారనికి ఆవారం పరిష్కరించాలని అన్నారు. ఫిర్యాదుదారుడు తిరిగి ప్రజావాణికి రాకుండా లిఖితపూర్వకంగా జవాబు ఇవ్వాలన్నారు. సర్కిల్, వింగ్‌ల వారిగా పరిష్కరిచ్చే దస్త్రాలు ప్రతివారం సమీక్షించుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్నట్లయితే ఆయా వింగ్‌ల అధికారులదే పూర్తి బాధ్యతని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఇంచార్జీ అదనపు కమిషనర్ అని ఉర్‌రషీద్, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సీపీ వెంకన్న, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిహెచ్ఓ శ్రీనివాస్‌రావు, ఆర్ ఎఫ్ ఓ పాపయ్య, డిప్యూటీ కమిషనర్‌లు జోనా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా... వెళ్లేదెలా..!

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



నవతెలంగాణ-శాయంపేట

రోడ్డు పక్కన ఉన్న ముళ్ల చెట్లు పెరిగిపెద్దదై సగంరోడ్డును పూర్తిగా కమ్మేస్తుంది. ఆ రోడ్డుపై వెళ్తున్నవాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే శాయంపేట నుండి కొత్తగట్టు సింగారం స్టేజి వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న ముళ్ళ చెట్లు పెరిగి భారీ వక్షాలై రోడ్డును సగం కమ్మేస్తున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలు సైతం కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. శాయంపేట నుండి హనుమకొండ కు వెళ్లే వాహనదారులు షార్ట్ కట్ కావడంతో ఇదే రోడ్డుపై నిత్యం వందలాదిమంది ప్రయాణిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపానపోవడం లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకి ఇరువైపులా పెరిగిన తుమ్మ చెట్లను, ముళ్లపొదల ను తొలగించి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు

బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్




నవతెలంగాణ-పర్వతగిరి

ఓ వైపు రైతులు కొనుగోలు కేంద్రాల్లో నానా రకాల ఇబ్బందులు పడుతుంటే,మరో వైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు దశాబ్ది ఉత్సవాల పేరిట వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి జరుపుకోవడం సిగ్గుచేటు అని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఘాటుగా విమర్శించారు, మండలం చౌటపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమ వారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంటాలు నిర్వహించిన ధాన్యాన్ని తరలించడంలో ఆలస్యం జరుగుతుందని రైతులు తెలిపారు. దీంతో సివిల్ సప్లై డీఎంతో ఫోన్లో మాట్లాడారు. రేపటి వరకు ధాన్యంబస్తాలు అన్ని తరలిస్తారని డిఎం హామీ ఇచ్చారని రైతులతో చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ పక్క రైతులు కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు, ఉత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కొన్ని వేల కోట్ల రూపాయల ఖర్చుచేసి జరుపుకోవడం అవసరమా ? అని ఆయన ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో అభివృద్ధి ఏదని, ఏమి సాధించారని ఈ ఉత్సవాలు అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలులో జాప్యం లే కుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉ పాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగంలో అద్భుత పురోగతి

విద్యుత్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

మండు వేసవిలో సైతం అన్ని రంగాలకు 24గంటల పాటు నాణ్యమైన వి ద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పేర్కొన్నారు. మండలంలోని ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద కల్యాణ లక్ష్మి గార్డెన్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విద్యుత్ విజయోత్సవ సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ ప్రగతి నిత్యకోతల నుంచి నిరంతర వెలుగుల ప్రస్థానానికి చేరుకుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన నాడు ఆవరించి ఉన్న చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ, విద్యుత్తు రంగంలో అద్భుత రీతిలో పురోగతి సాధించి, దేశానికే దారిచూపే టార్చ్ బేరర్‌గా నిలిచింది మనతెలంగాణ రాష్ట్రం అన్నారు. కరెంట్ కోతలు, పవర్ హాలీడేలు, కరెంట్ కోసం ధర్నాలు, సబ్‌స్టేషన్ల ముట్టడి, రాస్తారోకోలు 2014కు పూర్వం నిత్యకృత్యాలని వెల్లడించారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అంకుఠిత దీక్షతో నేడు కరెంట్ నిరంతరాయంగా వెలుగులు పంచుతున్నదని పేర్కొన్నారు. నేడు యావత్ భారతదేశంలో కరెంటు కోతలు లేని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. 2014 నుండి 2023వరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో 606.64కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 30వేల 232మంది రైతులకు 24గంటల ఉచితవిద్యుత్ అందిస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 207.91కోట్లతో 3కొత్త 220కేవి సబ్ స్టేషన్ల నిర్మాణం, 18.11కోట్లతో 132కేవి సబ్ స్టేషన్ నిర్మాణం, 39కోట్లతో 13హై టెన్షన్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే 9కోట్లతో కొత్తగా 9 33/11 కేవి సబ్‌స్టేషన్లు, రూ.8కోట్లతో 20ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 193మంది నాయిబ్రాహ్మణ, 494మంది రజకులకు కుల వృత్తుల ప్రోత్సాహకానికి ఉచితవిద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. గడిచిన 9 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7069.23కోట్లు ఉచిత విద్యుత్ సబ్సిడీ ని వ్యవసాయ వినియోగదారులకు అందించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశ్వినితానాజీవాకడే, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షురాలు లలితాయాదవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, డిఈ బిక్షపతి, ఏడిలు, ఏఈలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట నుండి హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికులకు కాజీపేట జామ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఎండి.హమీద్, ఎండి జాఫర్, ఎండి యాకూబ్ సోనీలుసోమవారం యాత్రికులను శాలువతో సన్మానించారు. కాజీపేట నుండి హజ్ యాత్రకు యూసుఫ్, షకీర్, జాకీర్ హుస్సేన్, గౌస్, అంకూస్, దా వూద్, అమ్జాద్ బుకరి, హజ్ యాత్రికు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జామ మస్జిద్ కమిటీ సభ్యులు ముస్తాక్, జామ మస్జిద్ ఇమామ్ మహబూబ్ ఉర్ రహమన్, మౌజన్ ఎండి.నూర్‌ఉల్ ఇస్లామ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సే పరమావధి : మంత్రి ఎర్రబెల్లి







నవతెలంగాణ-రాయపర్తి

నన్ను నమ్ముకున్న ప్రజల శ్రేయస్సే పరమావధిగా పాలన కొనసాగిస్తున్నానని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఊకల్ గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. తదుపరి గట్టికల్ గ్రామంలోని చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి పలుగు, పారా పట్టి కూలీలతో కలిసి పని చేశారు. ఆచార్య జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ బంధుమిత్రులు భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లి గుడి నిర్మించుకోవడం దానికి నావంతు సహకారం అందించడంతో సంతృప్తి కలిగిందన్నారు. ప్రభుత్వం సైతం బడులకు గుడులకు మొదటి ప్రాధాన్యధాన్యత ఇస్తుందన్నారు. ఉపాధిహామీ కూలీలు. పనులను ఎండ వేడిమికి గురికాకుండా ఉదయం పూటే పనులకు వచ్చిసకాలంలో పనులు పూర్తి చేసుకోవాలన్నారు. పనుల్లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడుతున్నాయి అన్నారు. ప్రభుత్వం రూ.257 నుండి రూ. 272లకు రోజువారి వేతనాన్ని పెంపుదల చేసినందు ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించి ఎక్కువ వేతనం పొందే విధంగా పనిచేయలన్నారు. పని ప్రదేశంలో తాగునీరు, నీడ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు.

మన ఊరు మనబడి పథకంతో సర్కారు బడులు కార్పొరేట్ స్థాయిని మించి అభివృద్ధి చెందాయని తెలిపారు. గ్రామాల్లోని పిల్లలను ప్రభుత్వ బడులోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ బడులలో అనుభవజ్ఞులై ఉపాధ్యాయులు ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యమాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు చెవ్వు కాశీనాథం, సర్పంచులు హరినాథ్, వనజ నారాయణ, మండల పార్టీ నాయకులు రావుల వెంకటిరెడ్డి, గొల్లపల్లి సదా శ్రీను, ముదిరాజ్ కమిటీ అధ్యక్షుడు నర్సింహుల రమేష్, ప్రధాన కార్యదర్శి కొండా మహేందర్, ఉపాధ్యక్షుడు నర్ర దేవేందర్, గౌడ్ కులస్తులు బుర్ర రామ్మూర్తి, గౌని అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మండలంలోని రాగన్నగూడెం సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యా పాలు కాగా విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి వెళ్లి పరామర్శించారు. తదుపరి కొండూరు గ్రామానికి చెందిన బోనగిరి పురుషోత్తం సోదరుడు దేవేం దర్, బీఆర్ఎస్ నాయకులు నెరెళ్ల భిక్షపతి కుమారుడు దయాకర్, ఎనపోతుల శ్రీనివాస్ కుమారుడు అజయ్ కుమార్ ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు, కార్యకర్తలకు అండగా ఉండటాన్ని హామీ ఇచ్చారు.

వారితో పాటు సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉప సర్పంచ్ కొమ్ము రాజు, తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు



నవతెలంగాణ-సుబేదారి

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేస్తామని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక పోరాటాలుచేసి యూపీఏ ప్రభు త్వ హయాంలో సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేదల పొట్టకొడుతున్న మోడీప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమైక్యంగా పోరాటాలు నిర్వహించాలని భారతీయ ఖేత్‌మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు . తదనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ ఉపాధిపనులకు నిధుల్లో కోతపెడుతూ కోట్లాది మంది వ్యవసాయ కూలీల జీవితాలతో చెల గాట మాడుతున్న మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడకపోతే గద్దె దిగడం ఖాయమన్నారు.

ఇప్పటికైనా 2 లక్షల 70 వేలకోట్ల నిధులు కేటాయించి సంవత్సరంలో 200 రోజులు గ్రామీణ, పట్టణ పేదలకు పనులు కల్పించి రోజుకు రూ.600లు కూలి ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణిస్తే రూ.25 లక్షల బీమా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మంచినీరుమెడికల్ కిట్టు, టెంట్ సదుపాయాలుకల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూలీ బంధు ప్రవేశపెట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ సమితి సభ్యులు మోతె లింగారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల ఎల్లేష్, మునిగాల బిక్షపతి, గుమ్మడిరాజులరాములు,డిబిఎఫ్ కార్యదర్శి చుంచు రాజేందర్, అధ్యక్షులుమాదాసి సురేష్ ,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎ.రామచంద్రరావు, బొట్టు బిక్షపతి, మాలోతు శంకర్‌నాయక్ ,బి రాజమణి, రజిత,సుమన్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గుడిసెవాసుల ధర్నా



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ వద్ద జ్యోతిబాస్ నగర్ ఫేజ్- 2 పెద్దమ్మగడ్డ గుడిసె వాసులు 150 కుటుంబాలు సీపీఎం పార్టీ గాదె రమేష్ హనుమకొండ నార్త్‌జోన్ కన్వీనర్ కార్యదర్శ ఆధ్వర్యంలో పలు సమస్యలపై ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు కామ్రేడ్ టి.ఉప్పలయ్య మాట్లాడుతూ జ్యోతిబస్‌నగర్ ఫేస్- 2 పెద్దమ్మగడ్డ గుడిసె వా సులు 150 కుటుం బాల కు ఇంటి నెంబర్లు లేవు, రోడ్లు, డ్రైనేజీ మంచినీటి సౌకర్యం వీధి దీపాల సమస్యలపై మాట్లాడుతూ గతంలో పలుసార్లు కమిషనర్‌కి వినతి పత్రాలు ఇవ్వడం, పలుసార్లు ధర్నాలు రాస్తారోకోలు మున్సి పాలిటీ వద్దచేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. ఈ కాలనీలో 16 ఏళ్ల నుంచి 150 కుటుంబాలు నివాసం ఉంటుండగా వారికి 3-16-190/ 174/108 నెంబర్‌తో, తాత్కాలిక బైనెంబర్తో 4వ డివిజన్ పరిధిలో ఓటుహక్కు ఉన్నదన్నారు.

ఇప్పటికైనా తక్షణమే స్పందించి 150 కుటుంబాలకు ఇంటినెంబర్లు కేటాయించాలని కమిషనర్‌కు తెలిపామన్నారు. కమిషనర్ సమస్యలను పరిష్కరిస్తానని హామీఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిట్టలరవి, వెల్దండ భాస్కర్, తంగేళ్లపల్లి దేవేంద్ర చారి, బచ్చల నవీన్ అభిరామ్ రాజు ,తారమ్మ స్వప్న, వలబోజు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలి

అదేవిధంగా సస్పెండ్ చేసిన సానిటరీ ఇన్స్పెక్టర్ భాస్కర్, జవాను రవిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, 452 మంది పెండింగ్ రెండు నెలల జీతాలు ఇవ్వాలని, ఆదివారంరోజు మెయిన్ రోడ్స్ తప్ప ఎక్కడ డ్యూటీ చేయించ వద్దని, ఆదివారం సెలవు కొనసాగించాలని,కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయా లని మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి సీఐటీయు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య జెఏసి మున్సిపల్ నాయకులు వేల్పుల ధర్మరాజు, నాయకులు మున్నంగి రఘు, సింగారపు బాబు, పుల్లా దేవేందర్, వెంకటస్వామి. పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత

కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సునీత



నవతెలంగాణ-హనుమకొండ

ప్లాస్టిక్ ను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఆర్.సునీత పిలుపునిచ్చారు.సోమవారం ప్రపం చ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మం డలి అధ్వర్యంలో ర్యాలీ, హన్మకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటో రియం వద్ద అవగాహన సభ నిర్వహించబడింది. ఈ సభకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఆర్.సునీత ముఖ్యఅతిథిగా పా ల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ ను అరికట్టా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్లాస్టిక్ ను నిర్మూలించి పర్యావరణాన్ని కాపా డాలని అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వల్లంపట్ల నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా హాజరైన జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్లశ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఏ పర్యావర ణ పట్ల అవగాహనా పెంపుపొందించుకోవాలి అని తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లాల విద్యార్థు లకి వ్యాస రచన, పెయింటింగ్ పోటీల్లో విజేతలకు బహుమతు లు అందచేశారు. ఈ కార్యక్రమం లో వల్లంపట్ల ఆర్ట్స్ కళాబందం, మల్లికాంబ మనోవికాస కేంద్రం విద్యార్థులు ప్రదర్శించిన సాం స్కృతిక ప్రదర్శనాలు ఆకట్టుకున్నాయి.

ఈ సభలో వాకర్ అసోసి యేషన్‌మెంబర్స్, ఎన్‌జీఓ విజ న్ ప్రజలు హాజరయ్యారు.

ఉపాధి కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-కాశిబుగ్గ

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో రా ష్ట్రంలోని అధికార బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైం దని బీజేపీ సీనియర్ నాయకుడు, వరంగల్ అర్బన్ కో-పరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. సోమవారం బీజేపీ 13వ డివిజన్ అధ్యక్షుడు జన్ను సుబ్ర హ్మ ణ్యం, జన్ను నాగరాజుల ఆధ్వర్యంలో ఎంహెచ్ నగర్ లో బిఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు బిజెపిలో చేరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పట్టించుకోని బి ఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించి తీరుతామ న్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం అధికారాన్ని అ డ్డుపెట్టుకొని వారి ప్రాంతాలను మాత్రమే అభివద్ధి చేసు కుంటూ ఇతర ప్రాంతాలపై వివక్షత చూపుతున్నారని మండిపడ్డారు. వరంగల్ ప్రజలు ఎంతో చైతన్యవంతు లని, వారు అన్ని గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎ న్నికల్లో వరంగల్ తూర్పులో ఎగిరేది కాషాయ జెండానే అన్నారు. బిజెపి పార్టీలో చేరినవారిలో దురుశెట్టి సుధీర్, దామెర హరీష్, కుసుమ రాజు, అజారుద్దీన్, ఐల్ల రాజేష్, గుండాల శ్రవన్, మనుగలపెల్లి కిరణ్, అవినాష్, సి.హెచ్.రాజేష్, మొగిళి సంతోష్, గుత్తికొండ రాజేష్, బండి సంజీవ్, శివ సింగ్, తదితరులు ఉన్నారు.

స్వపరిపాలనలో రాష్ట్రంలో వెలుగు జిలుగులు

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో స్వపరిపాలనతో రాష్ట్రంలో వెలుగులు విరజిమ్ముతున్నాయని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. తెలం గాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అంబేద్కర్ భవన్‌లో విద్యుత్ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ వస్తే అంధకారమే అవుతుందని అందరూ అన్నారు. కానీ నేడు రెప్పపాటు కరెంటు కోతలేకుండా చేస్తున్న సీఎం కేసీఆర్ నేతృత్వంలని బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర స్వపరిపాలన లో రాష్ట్రం వెలుగు జిలుగులు తెలంగాణ రాష్ట్రం సిద్ధించినాక రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇవ్వడంతో పవర్ హాలిడేలు లేకుండా నిత్యం విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్తు అందిస్తున్నామన్నారు. తానుకూడా ఒక విద్యుత్ ఉద్యోగి బిడ్డ అని మీలో ఒక కుటుంబ సభ్యుడిగా వచ్చానన్నారు. సమైక్యఆంధ్రలో నాడు కరెంటు కోసం ధర్నాలు, సబ్ స్టేషన్ల ముట్టడిలు జరిగేవి నేడు నిరాంతరాయ విద్యుత్ లభించడం విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన విప్లవాత్మక చర్యలే కారణం అన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ ముందు ఉందన్నారు. తెలంగాణ ప్రజల తలసరి విద్యుత్ వినియోగం దేశ తలసరి వినియోగం కంటే ఎక్కువ అన్నారు. యావత్ భారతదేశంలో కరెంటు కోతలు లేని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. అన్నిరంగాలకు 24గంటలపాటు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్నస్థాపిత విద్యుత్ సామర్థ్యం కేవలం 7,778 మెగావాట్లు మాత్రమే. అని కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషిఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రం కలిగి ఉన్న స్థాపిత విద్యుత్ సామర్థ్యం 18,567 మెగావాట్లు అని అన్నారు. కుల వృత్తులకు 250 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత తెలంగాణ సర్కారుకే దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిడీసీఎల్ సిఎండి గోపాల్‌రావు, కలెక్టర్ సిక్తా పట్నాయక్, కుడాచైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, ఎస్సీ వెంకటరమణ, డీఈలు విజేందర్‌రెడ్డి, దర్శన్, ఏడిఈ లు సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్,కిషన్, విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌యూ ఉపకులపతిగా ప్రొఫెసర్ దీపక్‌గార్గ్

ప్రకటించిన ఎస్సార్ విద్యా సంస్థల చైర్మెన్ వరదారెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయం నూతన వైస్‌చాన్స్‌లర్‌గా ప్రొఫెసర్ దీపక్‌గార్గ్ నియమితులైనట్లు ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వరదారెడ్డి మాట్లాడుతూ యూకే, భారతదేశ సంయుక్తంగా నిర్వహిస్తున్న న్యూటన్ బాబా ఫండ్ ద్వారా సుమారు మిలియన్ విద్యార్థులు, అధ్యాపకులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నైపుణ్యాన్ని అందించిన పరిశోధకుడు దీపక్‌గార్గ్ అని తెలిపారు. అంతేకాకుండా ఏఐ పై ఎస్‌వీఐ డీఐఏ-బీయూ పరిశోధన కేంద్రానికి డైరెక్టర్‌గా పనిచేసి వివిధ అంకుర పరిశ్రమలకు, వెంచర్ ఫండ్స్‌కు సాంకేతిక సలహాదారుగా వ్యవహరిస్తున్న అనుభవశాలి ఎస్సార్‌యూకు ఉపకులపతిగా రావడం సంతోషంగా ఉందన్నారు. తన గణనీయమైన అనుభవాలతో విద్యార్థులు, అధ్యాపకులకే కాకుండా విశ్వవిద్యాలయం అభివృద్ధిని తదుపరి స్థాయికి తీసుకువెళ్తారని విశ్వవిద్యాలయ ఖ్యాతిని దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ ఖ్యాతిని గడింప చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వీసీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం దీపక్‌గార్గె మాట్లాడుతూ బోధన, అధ్యాపకుల సాధికారత, పరిశోధనలో సహకారం, భవిష్యత్తు తరాలకు మెరుగైన జీవితం అందిస్తానని తెలిపారు. విధానం కోసం సామాజిక సమస్యలపై పనిచేయగల గ్లోబర్ గ్రాడ్యుయేట్స్‌ని తయారు చేసి దేశంలోనే ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో ఎస్సార్‌యూను రోల్‌మోడల్‌గా మార్చడమే ప్రదాన లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయం, బయోటెక్నాలజీ, మేనేజ్మెంట్, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్‌తో సహా ఎస్సార్ విశ్వవిద్యాలయంలో అన్ని అధ్యయన కార్యక్రమాల కోసం ఏఐ సాంకేతికతను ఉపయోగించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. అనతి కాలంలోనే జాతీయస్థాయి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 91వ స్థానాన్ని సాధించి, 90 అంకుర పరిశ్రమలు కలిగిన ఇంకుబేషన్ సెంటర్లో ప్రపంచస్థాయి ఏఐ పరిశోధన కేంద్రాన్ని రూపొందించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం దేశంలోని అత్యుత్తమ అధ్యాపకులను పరిశోధకులుగా నియమించనున్నట్లు ఆయన తెలిపారు.

యువతకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

నవతెలంగాణ-ఆత్మకూర్ (గీసుగొండ)

తెలంగాణాలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని గీసుగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్ అన్నారు.సోమవారం గీసుగొండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు రుద్ర ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేస్తే అధికారంలోకి రాగానే కనీసం నిరుద్యోగ భతి ఇవ్వని దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు.

సీఎం ఆదేశిస్తే డోర్నకల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా : మంత్రి



నవతెలంగాణ-దంతాలపల్లి

సీఎం కేసీఆర్ ఆదేశిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సామాన్య మహిళనైన నాకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి గిరిజన మహిళలకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయమని వదిలిన బాణాన్ని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ప్రజానీకం అభివృద్ధికి కేసీఆర్ సహకారంతో వైద్య, విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల, తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లో మీకంటు ఒక వర్గం ఉన్నది, బీఆర్ఎస్ పార్టీ చేపట్టే వివిధ కార్యక్రమాలకు మీ వారు ఎవరు హాజరు కావడం లేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం దాటవేస్తూ ... ఇది సందర్భం కాదంటూనే... మాకంటూ వర్గం మేమీ లేదని, మేమంతా సీఎం కేసీఆర్ గొడుగు కింద పని చేస్తామని ఏలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు.

పీవైఎల్ రాష్ట్ర మహాసభలకు తరలిన యువత



నవతెలంగాణ-కొత్తగూడ

ఖమ్మంలో జరుగుతున్న పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలకు కొత్తగూడ, గంగారం ఏజెన్సీ మండలాల్లోని అన్ని గ్రామాల నుండి యువకులు సోమవారం ఖమ్మంకు తరలి వెళ్లినట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం తెలిపారు. పీవైఎల్ నాయకులు, సభ్యులు న్యూడెమోక్రసీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి మహాసభలకు తరలి వెళ్లారు. మహాసభలకు తరలి వెళుతున్న యువకులతో నాయకులు బుర్క వెంకటయ్య, పుల్లన్న, దేవేందర్, యుగంధర్, బుచ్చి రాములు, సోమయ్య, రాకేష్, యాప వెంకటయ్య, రాజమల్లు, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



ఏం సాధించారని సంబరాలు

సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ ఏర్పడి దశాబ్దాలు గడిచిందని ప్రజల ఆకాంక్షలు, కోరికలు నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వం ఈ సంబరాలు చేసే హక్కు ఉందా అని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న ప్రశ్నించారు. ఈనెల 2 నుండి 12 వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో దీక్ష దివస్ జరపమని ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం నెల్లికుదురు తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి. అనంతరం తాహశీల్దార్ యోగేశ్వర రావుకు వినతి పత్రం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ 1200 మంది తెలంగాణ యువ కుల ఆత్మ బలిదానాలతో భౌగోళిక తెలంగాణ ఏర్పడిందన్నారు. ప్రజల ఆకాం క్షలు ఇచ్చిన హామీలు ఎండమావిలా మిగిలినాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ పూర్తిగా మాఫీ చేయాలని, వర్షాకాలం సాగుకు స్కేల్ ఆఫ్ ఫై నాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటికో ఉద్యోగం అని ఇచ్చిన హామీ నీటిమీద రాతలా మారిందని, టీఎస్పీఎస్ పరీక్ష నిర్వహించి 30 లక్షల మంది నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటమాడిన కేసీఆర్ ప్రభుత్వం ఇకపై కొనసాగే హక్కు ఉందా అని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పెర్మినెంట్ చేయాలని కోరారు.అర్హులైన పేదలందరికీ 10 లక్షల సహాయం చేసి సొంత ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలన్నారు. ధరణిలో ఉన్న అవతవకలను సరిచేసి సమగ్ర భూ సర్వే నిర్వహించాలన్నారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అమలుకు నోచుకోలేదని, రెండు దశాబ్దాలు గడిచిన విధి, విధానాల రూపొందించక పోవడం కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దంపడుతున్నదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలో జీతాలు ఇవ్వలేని దివాలా రాష్ట్రంగా తెలంగాణను మార్చిన కేసీఆర్ ప్రభుత్వ తీరు ప్రతి ఒక్కరికి కష్టాలు ఎదురవు తున్నాయన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాయా అని వారన్నారు. అందుకే జూన్ 2 నుండి 12 వరకు దీక్ష దివస్ జరుపుతూ ప్రజల్లో విస్తత ప్రచారం సాగిస్తున్నామన్నారు. స్పందించిన ఎమ్మార్వో ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నెల్లికుదురు, నరసింహులపేట, చిన్నగూడూరు సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి ఇరుగు అనిల్ తో పాటు వెంకన్న యాకన్న, మహేష్, మోహన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్చండి

నవతెలంగాణ-గూడూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎంపీపీఎస్ గూడూర్ పాఠశాల ఉపాధ్యాయులు గూడూరులోని ఎస్సీ కాలనీ, ముస్లింవాడ, చిట్యాల గడ్డ లోని ఇంటింటికి వెళ్లి విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులందరికీ ఒక జత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రతిరోజు మధ్యాహ్న భోజనం, వారానికి మూడు గుడ్లు, అన్ని పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన, నాణ్యమైన విద్య, ప్లేవే మెథడ్‌లో 1వ తరగతులకు విద్యాబోధన చేయడం జరుగుతుంది. ఈ నాటి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ రాముడు, ఉపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్, జయశ్రీ, భాగ్యలక్ష్మి, యశోద, కొండమ్మ, ఎస్ఎంసీ చైర్పర్సన్ లత, అంగన్వాడీ టీచర్ మంగమ్మ లు పాల్గొన్నారు.

గంగ పండుగ వేడుకలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలోని యాదవ కులస్థులు గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగ గుడిలో జరిపిన గంగ పండుగ వేడుకలలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోతు శ్రీకాంత్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ కసన బోయిన శ్రీను, నాయకులు మందనపు వెంకన్న, ధారావత్ నాగు, భూక్యా హరిరాం, అజ్మీరా దేవోజీ, భూక్యా నరేష్, భూక్యా లచ్చిరాం, చామకూరి సునీల్ కుమార్, రామచంద్రుల గోపాల్ రావు, గ్రామంలోని యాదవ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్

మండలంలోని వినోబా నగర్ గ్రామములో బానోత్ మంగమ్మ - రాములు (లేట్) కుమారుడు శ్రీకాంత్-గంగోత్రిల వివాహ రిసెప్షన్‌కు మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ హాజరై నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, గౌరారం ఉప సర్పంచ్ యధనాల మహేశ్వరి, మామోజి, శ్రీపతి ఉపేందర్, ఆవుల లింగయ్య, గుండగాని రామనాథం, వార్డు సభ్యులు హాథిరాం, మల్లేశం, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

రిక్షా హమాలీలకు ఉపాధితో కూడిన భద్రత ఇవ్వాలి

ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 55 లక్షల మంది కార్మికులు పలు రకాల హమాలీ రంగాలలో పనిచేస్తున్నారని వారందరికీ ఉపాధితో కూడిన జీవిత భద్రత కల్పించాలని యూనియన్ గౌరవాధ్యక్షులు, భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూరులోని రామకృష్ణ టాకీస్ ఏరియా అడ్డా ఎగుమతి హమాలీల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై రవి సోమవారం ప్రసంగించారు. స్థానిక రామకృష్ణ టాకీస్ అడ్డా ఎగుమతి హమాలీలు రెండు సంవత్సరాలకు గాను వివిధ రకాల పనులకు రేట్లు పెంచుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సిమెంట్ బస్తాకు ఒక రూపాయి, క్వింటాల్ ఐరన్ ఎగుమతికి పది రూపాయలు, సిమెంట్ సున్నం పుట్టి 25 కేజీల బరువుకు ఐదు రూపాయలు, 42 -50 కేజీల బరువు బస్తాకు మూడు రూపాయలు, ఐరన్ సిమెంట్ రేకు ఒకదానికి ఒక రూపాయి, ఐరన్ పైపు రెండు రూపాయలు, జాలి బిండ ఒక రూపాయి, ఐరన్ తూలకం ఐదు రూపాయలు ఇలా ప్రతిదానిపై 10 శాతం ధరలను గత సంవత్సరం కంటే ఎక్కువ పెంచుకోవడం జరిగిందని రవి తెలిపారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం వీరి సంక్షేమానికి ఉపాధి భద్రతతో కూడిన ఒక సమగ్ర చట్టాన్ని అసంఘటిత రంగాలకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షుడు దామెర వెంకన్న అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సాయిలు, వెంకన్న, కొమరయ్య, సాయిలు, యాకయ్య, చంద్రయ్య ప్రభాకర్, లక్ష్మయ్య, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉత్పత్తిలో...

తెలంగాణ ప్రపంచానికే ఆదర్శం

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

- కాంగ్రెస్, బీజేపీల విమర్శలను తిప్పికొట్టాలి
- తెలంగాణ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏవీ..?
- కాంగ్రెస్, బీజేపీలు దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేశాయి...
- కరెంట్ బిల్లు 6 లక్షలు కావాలా..? రుణమాఫీ 50 వేలు కావాలా..?
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రం ఏర్పడేనాటికి 2700 మెగావాట్ల విద్యుత్ లోటు తెలంగాణలో, రాష్ట్రం ఏర్పాటైన 9 ఏండ్లల్లో మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెంది, నిరంతరం విద్యుత్ కాంతులతో వెలుగు రాష్ట్రంగా తెలంగాణ అవతరించి ప్రపంచానికి, దేశానికి విద్యుత్ ఉత్పత్తిలో ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో గల 132/33 కెవి సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో గల మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ శాఖ జనగామ జిల్లా అధికారి డి.వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన పదేళ్ల విద్యుత్తు విజయోత్సవ సభలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తో కలిసి మంత్రి ఎర్రబెల్లి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న మహిళలు బతుకమ్మలతో మంత్రి ఎర్రబెల్లితోపాటు కలెక్టర్, ప్రజాప్రతినిధులకు, విద్యుత్ శాఖ అధికారులకు స్వాగతం పలికారు. విద్యుత్ శాఖ మహిళలతో కలిసి మంత్రి ఎర్రబెల్లి, కలెక్టర్ శివలింగయ్యలు బతుకమ్మ ఆట ఆడారు. అనంతరం జరిగిన విజయోత్సవ సభలో కలెక్టర్ శివలింగయ్య తో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం రూ.50వేల కోట్ల రాయితీలను అందించిందని తెలిపారు. చీకట్లో మగ్గిపోతున్న రాష్ట్రాన్ని వెలుగుల తెలంగాణగా మార్చిన ఘనత మన సీఎం కెసిఆర్‌కే చెందుతుందన్నారు. రాష్ట్రం వస్తే చీకట్లో మగ్గుతారని అన్న అప్పటి సీఎం ఇప్పటి వరకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. విద్యుత్ విజయం ప్రతిభ అంతా సీఎం కేసీఆర్‌కే చెందుతుందని, అకుంఠిత దీక్ష, దక్షతలతో నిరంతరం శ్రమించి, తెలంగాణలో కోతలు లేని, హాలీడేలు లేని, నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ని నిరంతరాయంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. విద్యుత్ లోటు, నిరంతర కోతలు, పవర్ హాలీడేలు, కరెంటు లేక పంటలు ఎండిపోయే దుస్థితి నుండి రాష్ట్రం ఏర్పాటు తర్వాత విద్యుత్ మిగులు రాష్ట్రంగా అభివృద్ధి చెందిందని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. అభివృద్ధికి సూచికగా తలసరి విద్యుత్ వినియోగంలో 1196 యూనిట్లతో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో 27లక్షల 10వేల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, రైతుల తరపున ఇతర అన్ని రకాల సబ్సిడీగా 50వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ సహకారం అందించిందని మంత్రి ఎర్రబెల్లి వెల్లడించారు. ఒక్కో మోటారుకు లక్షా 20వేల సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. గతంలో కేవలం 49వేల కోట్లు మాత్రమే చెల్లిస్తే, ఇప్పుడు 883 కోట్లు సబ్సిడీగా ప్రభుత్వం చెల్లించందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 87వేల 980 మంది రైతులకు 880 కోట్ల 4 లక్షలు సబ్సిడీగా చెల్లించినట్లు వివరించారు.

విద్యుత్ రంగంలో అగ్రగామిగా పాలకుర్తి నియోజకవర్గం

రజక వృత్తిదారులకు ఆర్థికంగా తోడ్పాటుకు పాలకుర్తి నియోజకవర్గానికి 501 రజకులకు ఉచితంగా విద్యుత్ మీటర్లను బిగించి250 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నామని, ఇప్పటి వరకు 16 లక్షల 66 వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. 246 నాయీబ్రాహ్మణలకు 250 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నామని, ఇప్పటివరకు 36 లక్షల 62 వేల రూపాయల సబ్సిడీ అందించామన్నారు. ఎస్సీ ఎస్టీలకు విద్యుత్ వినియోగదారులకు 101 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కింద 887 సర్వీసులకు 3 కోట్ల 73 లక్షల రాయితీలను అందించామన్నారు.

నాడు పాలకుర్తి నియోజకవర్గంలో 27 సబ్ స్టేషన్లు మాత్రమే ఉండగా తెలంగాణ ఏర్పడిన తరువాత అదనంగా 14 సబ్ స్టేషన్లు 25 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసుకున్నామని. పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ ఏర్పడక ముందు 32 వేల 624 కనెక్షన్లకు 149 కోట్ల మాత్రమే చెల్లించడం జరిగిందన్నారు, తెలంగాణ ఏర్పడిన తరువాత అదనంగా 8 వేల 275 సర్వీసులు మంజూరు చేసి మొత్తం ఈ 10 ఏళ్లలో 883 కోట్ల 73 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం చెల్లించడం జరిగింది. పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ ఏర్పడక ముందు 5 వేల 830 ట్రాన్స్ ఫార్మర్లు ఉండగా రూ.99 కోట్ల 93 లక్షల తో ఏర్పాటు చేశామన్నారు, తెలంగాణ ఏర్పడిన తరువాత అదనంగా 2 వేల 500 కొత్త ట్రాన్స్ ఫార్మర్లు 37 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసుకున్నాము. పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ ఏర్పడక ముందు 71 వేల 712 కరెంటు పోల్స్ 29 కోట్ల 56 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయగా, తెలంగాణ ఏర్పడిన 9 సంవత్సరాల కాలంలో అదనంగా 61 వేల 412 కరెంటు పోల్స్ ను 25 కోట్ల 30 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకోన్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వివరించారు. పథకాలు ప్రజా సంక్షేమ రంగంలో తెలంగాణ అభివద్ధి చెందుతుంటేకాంగ్రెస్, బిజెపి నాయకులు అర్థంలేని ఆరోపణలు చేస్తూ, ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, అలాంటివాళ్ళు ఊళ్లకు వస్తే, వారిని నిలదీయాలని ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మంత్రి ఎర్రబెల్లి పిలుపునిచ్చారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివద్ధి ప్రజా సంక్షేమ పథకాలను బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతావనిలో దేశాన్ని, రాష్ట్రాన్ని అభివద్ధి చేయాల్సిన కాంగ్రెస్, బిజెపిలో నాశనం చేశాయని విమర్శించారు. కరెంటు మోటార్లకు మీటర్లు పెడితే లక్షల రూపాయలు బిల్లు చెల్లించాల్సి వస్తుందని రైతులకు ఆరు లక్షల కరెంటు బిల్లు కావాలా..? 50వేల రుణమాఫీ కావాలా..? రైతులు నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

విద్యుత్ ఉత్పత్తి, వినియోగంలో మనమే నెంబర్ వన్

జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తితోపాటు, వినియోగంలోనూ మన రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు కలిసి అటు రాష్ట్రాన్ని, ఇటు పాలకుర్తి నియోజకవర్గాన్ని అద్భుతంగా విద్యుత్ రంగంలో తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, ధారావత్ జ్యోతి, బస్వ సావిత్రి, జెడ్పీటీసీలు పుస్కూరి శ్రీనివాసరావు, పల్ల భార్గవి సుందర్రాంరెడ్డి, కేలోతు సత్తెమ్మ, మంగళంపల్లి శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, డి ఆర్ డి ఓ రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, పాలకుర్తి ఏడీఈ బాచుపల్లి శ్రీధర్ రావు, ఏఈ ఆవిరినేని రణధీర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్‌వీకేఎస్ జిల్లా అధ్యక్షులు అల్వాల మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కోట రాజలింగంతో పాటు ఆలయ, మార్కెట్, సొసైటీ, మున్సిపల్ చైర్మన్లు, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, పార్టీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పని భారాన్ని తగ్గించాలని వినతి

నవతెలంగాణ-గార్ల

ఆశలపై పారితోషికం లేని అదనపు పనుల భారాన్ని తగ్గించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల కు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని, ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళన పిలుపు లో భాగంగా ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో సోమవారం మండలంలోని ముల్కనూరు పీహెచ్‌సీ హాస్పిటల్ ఎదుట ఆందోళన నిర్వహించారు. వినతిపత్రం అందించాలని సంబంధిత వైద్య అధికారులకు తెలియపరచగా వైద్య అధికారులు అనుమతి లేదంటూ ఆశాలు ఆందోళన కు వెళ్తే గైర్హాజరు అయినట్లు అటెండెన్స్ వేస్తామని అనడంతో వైద్యాధికారుల తీరును నిరసిస్తూ ఎండలో గంట పాటు గ్రామస్తులతో ఆందోళన చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన విధంగా నెల నెలకు పారితోషికం చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం అందించిన కరోన రిస్క్ అలవెన్స్ 16 నెలల పాటు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీబీలెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్‌ల సమస్యలపై వినతిపత్రం అందజేసే విషయంలో వైద్య అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల సంఘం నాయకులు, ఆశాలు, గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తూ ఎర్రటి ఎండలో ఆందోళన చేయడం గమనార్హం.అనంతరం వైద్య అధికారిణి షాజియా, సీహెచ్‌వో సక్కుబాయిలకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.రమాదేవి, ఎం.రమణ, పి.ఉమాదేవి, సుజాత, దేవి, పుష్ప, ఆశా కుమారి, కౌసల్య, నాగరత్నం, అరుణ,హైమా, శాంత, నీలా, సీపీఎం, సీపీఐ నాయకులు ఆర్.శ్రీను, జె.సత్యం, పి.ఉపేందర్, వీరన్న, నాగరాజు, వేణు, భద్రు, కృష్ణ మూర్తి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పిల్లల బంగారు భవిష్యత్తు కై ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

నవతెలంగాణ-గార్ల

తమ పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి భూక్య పూల్ చంద్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ బాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోపాలపురం ప్రభుత్వ పాఠశాల అధ్వర్యంలో సోమవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఇవో పూల్‌చంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన ఉచిత విద్యతో పాటు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, దుస్తులు తదితర సౌకర్యాలను అందిస్తుందని చెప్పారు. ప్రయివేట్ పాఠశాలల హంగులు, ఆర్భాటాలను చూసి తల్లిదండ్రులు మోసపోవద్దని, పిల్లల బంగారు భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని అందుకు తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యావంతులు, గ్రామస్తులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మోకాళ్ళ రామచంద్రు, ఉపాధ్యాయులు పూల్ సింగ్, శివ, వీరభద్రం, రాము, స్వర్ణ లత తదితరులు ఉన్నారు.

గంగాదేవితండాలో గంగమ్మ దేవాలయం ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని కొల్లాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాదేవి తండా లో నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవాలయాన్ని సోమవారం ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు సమీక్షంలో ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు గ్రామ పెద్దలకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపురం గ్రామ సర్పంచ్ సుధాకర్ రావు, బొద్దుగొండ ఎంపీటీసీ కవిత వెంకన్న, బోద్దుగొండ సర్పంచ్ ముక్కా లక్ష్మణరావు, గ్రామ పెద్దలు గుర్రం నాగేశ్వరరావు,, సునావత్ కృష్ణ , శ్రీను , భూక్య బాసు, సాజ్యు, మోహన్, భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామ ప్రజల అవసరాల కోసం గ్రామాలను అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని నెల్లికుదురు జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని మాదనాథుర్తి గ్రామంలోని శివారు తండాలో పీఎంఎస్ఏవై నిధులతో ఐదు లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో ఈ రోడ్డుకు నిధులను కేటాయించాడని ఆయనకు ఈ తండావాసుల నుండి ఈ గ్రామం నుండి రుణపడి ఉంటామన్నారు. గత పాలకులు అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. జడ్పీటీసీ అధికారంలోకి వచ్చినంకనే మండలం అన్ని రంగాలుగా గ్రామాలకు ఏ రకాల మౌళిక వస్తువులు ఉండాలో అని చర్చించి గిరిజన తండాలు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు అని అన్నారు. అలాంటివారికి మా గ్రామాల ప్రజలు అండగా ఉంటారని ఆ గ్రామ సర్పంచ్ కొమ్ము అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపగాని యాకన్న వెంకటేశ్వర్లు, రేణుక, నాయఫొటోఉంది.

ప్రజాగర్జన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-గార్ల



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టెందుకు ప్రజా పోరు రూపకల్పనలో భాగంగా జూలై 11న కొత్తగూడెం పట్టణం లో ప్రకాశం స్టేడియంలో లక్షలాది మందితో జరిగే సీపీఐ ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు.స్థానిక సీపీఐ మండల కార్యాలయంలో సోమవారం జరిగిన అ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూతెలంగాణ విభజన హామీలో స్పష్టంగా పొందు పరిచిన బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై బిజెపి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం వలన వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. రాష్ట్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి పోడు సాగుదారులు అందరికీ ఇచ్చిన హామీల ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, దళితులకు మూడు ఎకరాల భూమి, ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ అధ్వర్యంలో కొత్తగూడెంలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రవేశపెట్టడం జరిగిందని ఈ గర్జన సభకు వందలాది మంది ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు ఆర్.రమేష్, కె.భిక్షమయ్య, కె.పిచ్చయ్య, డి.వీరన్న, ఎం.రంగయ్య, కె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఏజెన్సీ మండలాలకు సాగు, తాగు నీరు అందించాలి

నవతెలంగాణ-కొత్తగూడ



ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ, గంగారం ఏజెన్సీ మండలాలకు సాగు, తాగునీరు అందించాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ మురళీధర్ రావును కలిసి ఏజెన్సీ మండలాల సమస్యలను వివరించారు. సాగునీరు లేక పంటలు పండక ఏజెన్సీ ప్రజలు కరువులో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఉందని తెలిపారు. తలాపునే గోదావరి ఉన్నా మా ప్రాంతానికి చుక్కనీరు ఇవ్వడంలేదని, కొత్తగూడ గంగారం మండలాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు పాకాల చెరువులో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఘనంగా విద్యుత్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నాల్గోవ రోజు కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని బాలాజీ గార్డెన్స్ లో విద్యుత్ ప్రగతి దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బానోత్ శంకర్ నాయక్ సతీమణి డా.సీతామహాలక్ష్మీ, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ల పల్లి రవీందర్ రావు,కలెక్టర్ శశాంక్‌లు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని, తీగెల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని సమైక్య పాలకులు ఎద్దేవా చేశారని గుర్తు చేసుకున్నారు. కానీ, వారి ఆశలను అడియాశలుగా చేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ మాధవి నవీన్ రావు, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్‌లు ఉన్నారు.

పర్యావరణ దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ మథర్ థెరిస్సా విగ్రహం వరకు కొనసాగింది. ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై కోసం ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, ఉపేందర్ , నవీన్ , వార్డు కౌన్సిలర్లు దండెబోయిన వెంకన్న , కర్పూరపు పద్మ, కర్పూరపు గోపి , జన్ను మహేందర్, సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగంలో నాణ్యమైన విద్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ రంగంలో నాణ్యమైన విద్య అందించబడుతుందని సామాజిక, రాజకీయ, నైతిక, ఆర్థిక, సాంస్కృతిక చైతన్యానికి విద్యా అనివార్యమని ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం పీహెచ్ఎస్ అమనగల్, ఎంపీపీ ఎస్ అమనగల్ పాఠశాలల ఆధ్వర్యంలో గుండాల గడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని గుండాల గడ్డ తండా, సుందర్ తండా, వెనుక తండాలను సందర్శించి, ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్ రెడ్డి గుగులోత్ సత్య శంకర్ బడివాడ కార్యక్రమం నిర్వహించారు అక్కడి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రాధాన్యతను, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే అటువంటి విద్యార్థిని, విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ వివరాలను, మూడు కిలోమీటర్లకు పై దూరం నుండి వచ్చే విద్యార్థులకు చెల్లించే ట్రాన్స్పోర్టేషన్ వివరాలను వివరించారు, మధ్యాహ్న భోజన వివరాలను, ఈ విద్యా సంవత్సరం నుండి అమలు చేయబోతున్న ఉచిత పాఠ్యపుస్తకాలకు సంబంధించి అంశాలు తెలియజేశారు. ఈ అంశాలతో పాటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఏ ఏ విషయాలకు సంబంధించి లాభం జరుగుతుందో, అన్ని విషయాలను తల్లిదండ్రులతో మాట్లాడి చర్చిస్తూ, వారిని పాఠశాలల్లో చేరే విధంగా చైతన్య పరచడంతో పాటు, ఎవరు చదువుకుంటారో వారు మాత్రమే అన్ని రకాల చైతన్యవంతులై భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే చోదక శక్తులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు దేశ బోయిన వెంకన్న, తండ. సదానందం, బలాస్టి రమేష్, భూక్య బాలాజీ, కారు పోతుల యుగంధర్, ఎ.రామాచారి, ఎండీ.ఉస్మాన్, జి.అరుణ, ఎస్ హైమ లు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు ఎందుకు జరుపుకోవాలి

టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రునాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ దళిత వాడలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జాటోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రునాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దళారి వ్యవస్థను నడుపుతూ ఎమ్మెల్యేలు నుండి మొదలుకొని మంత్రుల వరకు నియంతత్వ పాలనను నడిపిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో భాగంగా పేద ప్రజలకు ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గాని, దళితులకు మూడెకరాల భూమి దళిత బంధువు లాంటి పథకాలు నిజమైన పేద వాళ్లకు అర్హులైన లబ్ధిదారులకు కాకుండా తెలంగాణ ప్రభుత్వ ప్రజా ప్రతి నిధులు,అధికారులు నాయకులు,దళారీలుగా ఏర్పడి వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వమిచ్చే సంక్షేమ పథకాలలో అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడుతూ కాట్రపల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు స్కీం లాంటి పథకాలను పారదర్శకంగా అమలు చేయకుండా వారి ఇష్టానుసారంగా ఒక్కొక్కరికి ఐదు ఎకరాలు ఉన్న భూస్వాములకు రాజకీయ పలుకుబడిలో ఉన్న ప్రజాప్రతినిధులకు వారి కుటుంబ సభ్యులకు వాళ్ళ పార్టీ అనుచరులకే మంజూరు చేస్తూ వారి స్వార్థ రాజకీయా ప్రయోజనాల కోసం ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేస్తూ వారి నియంతత్వాన్ని చాటుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా కానీ నిజమైన పేదవాళ్లను గుర్తించి ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా పార్టీల కతీతంగా పారదర్శకంగా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలని వారు డిమాండ్ చేశారు. లేని క్రమంలో నిజమైన పేద వాళ్లకు లబ్ధిదారుల ఎంపికలో అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాట్రపల్లి ఎంపీటీసీ గుగులోతు సునీత నాయక్, పాల్వాయి అహల్య దేవి, మాజీ సర్పంచి జల్లే సుమలత ఏకాంబరం, చాగంటి యాదగిరి, పుట్ట ప్రభాకర్, బూర భిక్షపతి, అడప రవీందర్ బోదాసు చంద్రయ్య, పరికిపండ్ల మల్లేష్, కర్పూరపు వెంకటేశ్వర్లు, గుండెపాక సుశీల, కాలపాక లావణ్య, కాలేపాక కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీకి చెందిన జెల్లంపల్లి అశోక్ పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్‌లో ఇడ్లీ బండి పెట్టుకొని జీవనం సాగిస్తూ ఉండేవాడు. అకస్మాత్తుగా అనారాగ్యం కారణంగా మరణిస్తే, మరణ వార్త తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అశోక్ కుటుంబాన్ని కలిసి పరామర్శించి క్వింటా బియ్యం అందజేశారు. అశోక్‌కు భార్య లావణ్య, కుమారుడు ధనుంజయ్, కుమార్తె ఉదయ చంద్రికలు ఉండగా పిల్లల చదువులకు ఎల్లవేళలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. పరామర్శలో భాగంగా హాజరైన వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరి నాయక్ రూ.2000లు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి భరోసాగా ఉంటామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఆగే మంజుల వెంకన్న, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు మోడెం రాజు, జెల్లంపల్లి శ్రీను, సుధాకర్, మణికంఠ, గుడెల్లి రాజు, వాంకుడోత్ రాజా, గాజుల రవి, సునీల్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమ్మె నోటీస్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలోని డీలర్ల మండల జేఏసీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ రేషన్ డీలర్లు అతి తక్కువ కమిషన్‌తో డీలర్ షాప్ నడిపిస్తున్నామని. అవచ్చే కమిషన్‌తో బ్రతకలేక కుటుంబాలు పోషించుకోలేక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుచున్నామని, మాకు గౌరవ వేతనం ఇచ్చి మమ్ములను ఆదుకోవాలని గత 9 సంవత్సరాల నుండి ప్రభుత్వానికి వినతిపత్ర ములు ఇచ్చినాము. అయినా కూడ ముఖ్యమంత్రి పట్టించు కోలేదు. కావున రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం జెఎసి పిలుపు మేరకు రాష్ట్ర వ్యా ప్తంగా రేషన్ షాపులు బందు నిర్వహించడం జరుగుతుంది. కేసముద్రం మండల పరిధిలో గల రేషన్ షాపులను బందు చేస్తున్నామని తెలియపరుస్తూ అధ్యక్షులు గొర్రె వెంకన్న ఆధ్వర్యంలో మండల డీలర్ల సమావేశం ఏర్పాటు చేసి సబంధించిన తహసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంపాల రమేష్, సట్ల రజిత శ్రీనివాస్, హుస్సేన్, మహమ్మద్ అలీ, వెంకట్రావు, తుంపిల్ల రవి, చీకటి రాజ య్య, పద్మ రమేష్, జాటోత రమేష్, ఉదయ్, మోహన్ రెడ్డి, రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

శివాలయంలో ఏకాదశ రుద్రాభిషేకం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం మాన్యస పూర్వక ఏకా దశరుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని చండీ హోమం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ అభివద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు, 20వ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోనె జగదీశ్వర్, కార్యదర్శి ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, నాగమల్ల ఓంకారేశ్వర్, పాషికంటి రమేష్, కుసుమ సాగర్-మంజుల దంపతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

మంగళవారం 6 జూన్ 2023

వర్ధన్నపేట నూతన ఎస్సైగా ప్రవీణ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నూతన ఎస్సైగా ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్య తలను స్వీరించారు. ఇటీవల జరిగిన ఎస్ఐల బదిలీల్లో భాగంగా వర్ధన్నపేట ఎస్సై గా పనిచేసిన బి.రామారావు హనుమకొండకు బదిలీ కాగా వేకెన్సీ రిజర్వులో ఉన్న ప్రవీణ్ కుమార్ ను వర్ధన్నపేటకు బదిలీ చేస్తున్నట్లు సిపి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా సోమవారం ఎస్సై రామారావు నుండి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలే ప్రాధాన్యంగా తన విధులు నిర్వహిస్తానని ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



వేలేరు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డు

నవతెలంగాణ-వేలేరు



పిఆర్టీయూ టిఎస్ హన్మకొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో 10వ తర గతి విద్యార్థులకు జిల్లా అధ్యక్షులు ఎం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రతిభా పురస్కార్ అవార్డు ను సోమవారం ప్రదానోత్సవం చేసారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎండీ అబ్దుల్ హై, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా టిఎస్ఆర్ఈఐఎస్ విద్యార్థి ఈ మనోజ్, జెడ్పిహెచెస్ వేలేరు విద్యార్థి బంక అక్షయ్‌కుమార్ అవార్డ్ అందుకున్నారు. వీరిద్దరు మండలస్థాయిలో 10 వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. ఈ సందర్భంగా వారు హెచ్ ఎం, స్టాఫ్‌కి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి, జెడ్పిహెచెస్ వేలేరు హెచ్ఎం నాగకుమారి, టిఎస్ఆర్ఈఐఎస్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్, పిఆర్టీయూ-టిఎస్ మండల అధ్యక్షుడు వి.రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు సీను విద్యానంద్, స్వరూప రాణి, హుస్య నాయక్, భానుప్రసాద్ రెడ్డి, ఎ.మధుసూదన్ రెడ్డి, డి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవ తెలంగాణ-నల్లబెల్లి



మండలంలోనివివిధ గ్రామాల్లో అనారోగ్యంతో మెరుగైన చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరైన లబ్దిదారులకు సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్‌గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, నాగరాజు పల్లి సర్పంచ్ గోనె శ్రీదేవి, గుమ్మడి వేణు, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలపై సన్నాహక సమావేశం

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలపై మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్ నాయక్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. నిర్వహించుకోబోతున్న కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు ముందు ఆలోచనతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. 8వ తేదీన ఊరురా చెరువుల పండగ, 15వ తేదీన తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం,17వ తేదీన తెలంగాణ గిరిజనోత్సవం,18వ తేదీన మంచినీళ్ల పండగ, 19వ తేదీన తెలంగాణ హరితోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు. గ్రామస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు కార్యక్రమాల ఏర్పాటు గూర్చి తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల ఎంపీఓ తుల రామ్మోహన్, ఎంఈఓ నోముల రంగయ్య, ఇరిగేషన్ ఏఈ బాలదాసు, ఏఓ గుమ్మడి వీరభద్రం, వెటర్నరీ డాక్టర్ శతి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



రేషన్ డీలర్ల గౌరవ వేతనం అమలుచేయాలి

నవతెలంగాణ -రాయపర్తి



రేషన్‌డీలర్ల గౌరవవేతనం అందించాలని రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎనగందుల ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల మేజిస్ట్రేట్ కార్యాలయంలో తహశీల్దార్ కుసుమ సత్యనారాయణకు మండల రేషన్‌డీలర్లు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభు త్వాలు రేషన్ డీలర్ల సమస్యలను తీర్చడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్య క్రమంలో డీలర్ల సంఘం మండల ప్రధానకార్యదర్శి తాటికాయల భాస్కర్, లింగ్యానాయక్, నాగపూరి యశోద సోమయ్య, సభ్యులు పంచాక్షరి, గడ్డం యా కాంతం, అనీల్ కుమార్, దెక్క రాశేఖర్, వశపాక యక్కయ్య, చినపాకా యాకయ్య, దికొండ రమేష్, పరకాల నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వెలుగుల జిగేలులో మునుముందుకు తెలంగాణ

నవతెలంగాణ-మట్టెవాడ



విద్యుత్ విషయంలో తెలంగాణ రాష్ట్రంవస్తే అంధకారంలో మగ్గుతుందని కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని వ్యంగ్యంగా మాట్లాడారని నేడు వారు ఎక్కడున్నారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా సోమవారం విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణకు ముందు కరెంట్ పరిస్థితి ఎలా ఉంది తెలంగాణకు వచ్చిన తరువాత ఎలాఉందిఅనేది మనం బేరీజు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్, అడిషనల్ కలెక్టర్ శ్రీవత్సవ, డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా విద్యుత్ అధికారులు, విద్యుత్‌సబ్సిడీ పొందిన రజకులు, నాయి బ్రాహ్మణులు, ఎస్సీ,ఎస్టీలు,చెర్మన్, వివిధ సంఘాల నాయకులు,ప్రభుత్వ మద్దతు దారులు,డివిజన్ అధ్యక్షులు, హాజరయ్యారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ నిరుపేద కుటుంబానికి చెందిన పోలే పొంగు చిన్నమ్మ సోమవారం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ గటిక సుష్మ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలి పారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకుడు గటికమహేష్, కులపెద్దలు తాళ్లరవి, తాళ్ల యాకోబు, బొమ్మెర రాజు, జీడి వలరాజు, దబ్బెట రత్నం, దబ్బెట నాగరాజు, దబ్బెట వెంకటయ్య, జీడి బోసు, వెంకన్న, మోహన్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా చిందం రవి

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన చిందం రవి కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా నియమించినట్లు టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ప్రకటించారు. రవి 1995లో టిడిపిలో చేరి నాలుగుసార్లు మండలఅధికార ప్రతినిధిగా పనిచేశారు. గండ్ర సత్యనారాయణరావు గత ఏడాది క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో జిఎస్ఆర్‌కు ప్రధాన అనుచరుడిగా ఉన్న రవి ఆయన వెంట కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం రాత్రి ప్రకటించిన మండల కమిటీలో చిందం రవిని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన జిఎస్ఆర్‌కు రవిప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్సై సురేష్‌ను కలిసిన కాంట్రాక్టర్లు

హసన్‌పర్తి : పోలీసు స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాద్యతలు స్వీకరించిన సురేష్‌ను స్థానిక కాంట్రాక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైని కలిసిన వారిలో స్థానిక కాంట్రాక్టర్లు వీసం రవీందర్‌రెడ్డి, నేదునూరి కుమారస్వామి, పెద్దమ్మ శ్రీనివాస్, దాడి రాజు తదితరులున్నారు.

ప్రతీ ఒక్కరు కాలుష్యరహిత జీవనం గడపాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రతీ ఒక్కరు ఒకమొక్క నాటి సంరక్షించి భావితరాలకు కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించి ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ అన్నారు. సోమవారం హనుమకొండలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో చైర్మన్ అజీజ్ ఖాన్ జన్మదినం సందర్భంగా గ్రంథాలయం ఆవరణములో పూలమొక్క నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రతి ఒక్కరు మొక్కనాటి భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని జీవనా న్ని గడుపాలి అని తెలిపారు. నా జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు, డిప్యూటీ లైబ్రేరియన్ శ్రీరామ కర్ణ కుమారి, పురుషోత్తం రాజు, జిల్లా గ్రంథాల సంస్థ జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, కుమారస్వామి, రాజేష్, మమత, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను సోమవారం కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞానభారతి హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఒకమొక్కను నాటి పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పండ్ల మొక్కలు నాటారు.

సుబేదారి : యూనివర్సిటీ మహిళా కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుబేదారి మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోప్రపంచ పర్యావరణదినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాస రచన పోటీలను నిర్వహించారని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బిఎస్ఎన్ సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ,యువత పర్యావరణ పరిరక్షణపై ఇతరులకి అవగాహన కల్పించాలి అని అన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కవిత మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యం కోసం ప్రతి ఒక్కరూ స్నహతో వ్యవహరించాలని అందుకు ప్లాస్టిక్ వాడకం నిషేధించి ప్రత్యామ్నాయలను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ భాగ్య లక్ష్మి, డాక్టర్ రవీందర్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ విజయ, రాజేందర్, అన్నపూర్ణ, ప్రీతి, జ్యోత్స్న బోధనేతర సిబ్బంది ,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమకొండ : సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎక్సైజ్ కాలనీలోని రాజీవ్ పార్క్ లో ప్రేరణ ఫౌండేషన్ మరియు ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సుధాకర్ హాజరైనారు ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సవాలను ఎదుర్కొంటున్న వివిధ సంఘటనలను సోదాహరణంగా వివరించారు టాస్క్ ఫోర్స్ ఏసిపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ చట్టాలను, వాటి పర్యవసానాలను చక్కగా వివరించే బాధ్యత రిటైర్డ్ అధికారులు, ఉద్యోగులు తీసుకోవాలన్నార. ఈ కార్యక్రమంలో ఎర్నా ఫౌండేషన్ మరియు ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ప్రతినిధులు, ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శీను,తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాంకర్ణ అన్నారు. మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులుస్వంతంగా పర్యావరణహిత చార్టులు, చిత్రపటాలను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమిపై జరుగుతున్న మానవ ప్రకటి వ్యతిరేక కార్యకలాపాల వలన జల కాలుష్యము, భూ కాలుష్యము, వాతావరణ కాలుష్యము ఏర్పడి మానవులకు, జంతువులకు చర్మ సంబంధమైన వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు ఏర్పడుతున్నాయన్నారు. అనంతరం పాఠశాల ఆవరణ విద్యార్థులు, ఉపాధ్యాయులు చెట్లను నాటారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన సంస్కృతి,సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచదేశాలకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీతంపేటలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సర్పంచ్ జనగాం శరత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సీతంపేటలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం గర్వంగా ఉందని గ్రామస్తులందరూ ఆదర్శవంతులని పేర్కొన్నారు. గ్రామస్తులు ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత రాజు, జెడ్పీటీసీ రేనుకుంట్ల సునీతప్రసాద్, ఆత్మ జిల్లాచైర్మన్ కందుకూరి చంద్ర మోహన్, వైస్ ఎంపిపి బండా రత్నాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు బిళ్ళ ఉదయ్ రెడ్డి, జక్కు రమేష్ గౌడ్, మండల రైతు బంధు కోఆర్డినెటర్ అంచూరి విజయ్, మండల పార్టీ అధ్యక్షులు బండి రజినికుమార్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శరత్, ఎంపీటీసీ రజితచేరాలు, గ్రామపార్టీ అధ్యక్షులు సమ్మయ్య, కృష్టాది రమేష్, కృష్టాదిరాజేష్, మాజీ ఎంపీటీసీ గిన్నారపు సుగుణ సదానందం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషిచేసి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని బిసిఐఆర్ఎ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ అనుముల శ్రీని వాస్ అన్నారు. మండలంలోని తహరాపూర్, జోగంపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ప్రజ్వాల్ రైతుల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు సర్పంచ్ తాటికొండ మౌనిక అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా శ్రీని వాస్ పాల్గొని మాట్లాడారు. రైతులు, ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషే ధించాలని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రైతులతోవరద నీటికి భూసారం కొట్టు పోకుండా గట్లపై 500 మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వాల్ క్షేత సిబ్బంది పి.యు మేనేజర్ హిమవర్షిణి, అసోసియేట్ పి. యు. మేనేజర్ అక్కల రమేష్, సిబ్బంది పన్నాటి రాంబాబు, రవిచందర్, మనోహర్, ప్రశాంత్, సునీల్, తిరు పతి, హిమ బిందు, భానుమతి, కల్పన, నవయువ సొసైటీ డైరెక్ట్ జంగిలి రవీందర్, కానుగంటి సదానందం, పున్నం దేవేందర్ రెడ్డి, కర్ణాకర్, పున్నం సమ్మిరెడ్డి,కుక్కల మల్లయ్య కుక్కల ఎల్లయ్య, నిమ్మల పైడి, అంగన్వాడీ టీచర్లు, రైతులు పాల్గొన్నారు.

కూచిపూడి, నృత్యాల్లో రాణిస్తున్న పంజాల హాసిని

నవతెలంగాణ-హనుమకొండ



హనుమకొండ భీమారం ప్రాంతానికి చెందిన కూచి పూడి, జానపద నృత్యకారిణి పంజాల మహేందర్-ఆమని దంపతుల కుమార్తె హాసిని. వరంగల్ లేబర్‌కాలనీలోని ఎన్‌సీఎన్ కళాక్షేత్రంలో కూచిపూడి, జానపద నృత్య శిక్షణ కళాక్షేత్రంలో కూచిపూడి, జానపద నృత్య శిక్షణ తీసుకుంటూ ఇటీవల హనుమకొండ అంబేద్కర్‌భవన్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి కూచిపూడి నృత్య పోటీల్లో తన అద్భుత ప్రదర్శనతో పత్రమస్థానంలో నిలిచి రూ.5 వేల నగదు పారితోషిక బహుమతితోపాటు నాట్యబాల అవార్డుని కైవసం చేసుకుంది. ఈసందర్భంగా పలువురు హాసినితోపాటు ఆమె గురువు కాంతం వెంకటేశ్వర్లను అభినందించారు. అలాగే గతనెలలో ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి జానపద పోటీల్లో కూడా పాల్గొని జానపద నృత్యంతో తన ప్రదర్శనతో మెప్పించి రూ.3 వేల నగదు బహుమతి కైవసం చేసుకుంది. తన ప్రతిభలో రాణించడానికి తోడ్పడుతున్న గురువుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రిమి సంహారక మందుతాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-శాయంపేట



ప్రతిరోజు మద్యంసేవించి ఇంట్లో గొడవలు పెడుతుండడంతో భార్య, తండ్రి మందలించడంతో మనస్థాపం చెందిన యువకుడు అరికిళ్ల హరీష్(37) మద్యం మత్తులోనే పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్ర రావు తెలిపారు. ఎస్సైకథనం ప్రకారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అరికిల్ల హరీష్ గత కొన్ని నెలల నుండి మద్యానికి బానిసగా మారాడు. భార్య ఝాన్సీరాణి ఎంత చెప్పినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈనెల 3 శనివారం ఉదయం హరీష్ మద్యంసేవించి వచ్చిఇంట్లో గొడవ చే యగా అతనీ భార్య ఝాన్సీరాణి, హరీష్ తండ్రి దేవయ్యలు హరీష్‌ని ఇలా మద్యం సేవిస్తూ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని చూసుకోకుండా, తాగడం ఎందుకని మందలించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్షణికావేశంలో మద్యం మత్తులో సాయంత్రం 4గంటలకు ఇంట్లో పురుగుల మందుతాగి అపస్మారకస్థితిలోకి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ సోమవారం తెల్లవారుజామున హరీష్ మరణించాడు. మృతుడి భార్య ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

రిటైర్డ్ సీపీ నాగరాజుకు ఆత్మీయ సత్కారం



నవతెలంగాణ-హన్మకొండ

షెడ్యూల్ కులాల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సోమవారం నిజా మాబాద్ రిటైర్డ్ సిపి కెఆర్.నాగరాజుకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ స్టడీ సర్కిల్ ఎర్రగట్టుస్వామి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రౌతు రమేష్ పాల్గొన్నారు. వివిధ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సిపి సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, రౌతు రమేష్‌లు మాట్లాడుతూ కెఆర్.నాగరాజు మహోన్నత వ్యక్తి ఎన్నోసేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేద విద్యార్థులకు విద్య విషయంలో ప్రోత్సహిస్తూ క్రీడాకారులను క్రీడా విషయంలో ప్రోత్సహించారన్నారు. అనంతరం రిటైర్డ్ సిపి కేఆర్.నాగరాజు మాట్లాడుతూ మొదటి నుండి చిన్న ప్పటినుండి అంబేద్కర్ ఆలోచనవిధానంతో ముందుకు దూసుకెళ్తున్న క్రమంలో పెద్దలు కట్టయ్య ఆలోచన విధానంలో ఆయన శిష్యుడిగా వారు చూపించిన మా ర్గంతో పాటు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని బుద్ధుడు చూపిన మార్గాన్ని అవ లంబించుకొని పేద ప్రజలకు సేవాస కార్యక్రమాలు సేవలు అనే ఆలోచనతో ప్రతి ఒక్కరికి ఒక్కరికి భారత రాజ్యాంగ విలువలను తెలియపరచి వారందాన్ని చైతన్యవంతులుగా చేసే విధంగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాజీవనంలో కొనసాగుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిలకర శ్రీనివాస్, ప్రొఫెసర్ సారంగపాణి, ఎస్ వేదాంత, అనిశెట్టి రజిత, మిద్దపక ఎల్లయ్య, బొమ్మల అంబేద్కర్,ఏనుట్ల రవీందర్ సురేందర్ కుమార్ రాములు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వర్‌కు ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి



కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారుడు బి.ప్రిన్స్ విఘ్నేశ్వర్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సన్మానించి అభినందించారు. సోమవారం హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో క్రీడాకారుడు విఘ్నేశ్వర్‌కు ఎమ్మెల్యే సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, జెడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు స్వామిచరణ్, శీలం పార్థసారధి, బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి పెద్దమ్మ నర్సింహరాములు, పాఠశాల హెచ్ఎం కుమార్, వీసం సురెందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సతీష్, మధు

నవతెలంగాణ-హసన్‌పర్తి



హన్మకొండ జిల్లా మున్నూరుకాపు సంఘం 66వ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుఉలుగా పర్శ సతీష్, ప్రధాన కార్యదర్శిగా దాది మధుసూదన్‌పటేల్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు కొత్త దశరథం ఉత్తర్వులు జారీ చేశారు. తమ నియామకాలకు సహాయసహకారాలు అందించిన మున్నూరుకాపు సంఘం కుల బంధువులకు, నాయకులకు, ప్రజాప్రతి నిధులకు, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ ఉపాధ్యాయుడు స్వామి మృతి

నవతెలంగాణ-శాయంపేట



మృధుస్వభావి, స్నేహశీలి, అంబేడ్కర్ వాది, బహుజన రాజ్యం కోసం పరితపించే విద్యావంతుడు, శాయంపేట మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బేడ బుడిగ జంగాల రాష్ట్ర నాయకుడు వార ణాసి స్వామి (సాయిలు) గత 10 రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో గాయపడగా, 10 రోజులు మత్యువు తో పోరాడి సోమవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో విద్యాశాఖలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనకు భార్య సంధ్య, కుమారుడు రాజు ఉన్నారు. స్వామి మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమ రామమూర్తి, జిలుకర శ్రీనివాస్, నల్లెల రాజయ్య, మంద వీరాస్వామి, విజయ్, మంచాల వెంక టస్వామి, కొంగర జగన్, మధుపాక ఎల్లయ్య, కొమ్ముల సురేందర్, దయాకర్, బి.పాణి, కోడెం కుమారస్వామి, చెరుపల్లి ఆనంద్, కొయ్యడ కిరణ్, ఆకునూరి బాబు, న్యాయవాదులు సాయిని నరేందర్, బండి మొగిలి, సర్దార్, జె జె స్వామి, చుంచు రాజేందర్, కిష్టస్వామి, రాచకొండ ప్రవీణ్, జన్ను పద్మ త్రివేణి, రామస్వామి, శ్రీను, సంధ్య, రాజబాపు, గంధం శివ, వలిశెట్టి గాంధీ తదితరులు వార ణాసి స్వామి అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలిపి ఆయన మతి పట్ల సంతాపం తెలిపారు.

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సూరారం గ్రామ శివారులో వరంగల్ రాష్ట్ర రహదారిపై చోటుచేసుకుంది. ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెంచికలపేటకు చెందిన రాజయ్య (77) బ్యాంకు పనిమీద ఎల్కతుర్తికి వచ్చి తిరిగి వెళుతుండగా, లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఇందిరా



నవతెలంగాణ-ధర్మసాగర్

మతుల కుటుంబాలను పరామర్శించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘన్పూర్ నియో జకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా. సోమవారం మండల కేంద్రానికి చెందిన మాచర్ల భాస్కర్ ,శ్రీకాంత్ తల్లి మాచర్ల జైనమ్మ, శాతంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయ కులు నరసింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి,ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ అంకం రాజకుమారి జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన పలువురు బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు లింగాల సుభాష్ రెడ్డి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి,ధర్మసాగర్ మం డల అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్, బుల్లెట్ల పాపిరెడ్డి, ఎంపిటిసి కొలిపాక వనమాల, మండల మహిళా అధ్యక్షురాలు యామిని,మాజీ ఎంపిటిసి జాలిగపు లక్ష్మి, స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, నేరెళ్ల రవి, వికాస్‌రెడ్డి, మామిడాల కిషోర్, గంటే రాజ్ కుమార్ రాజారపు చింటూ, నారాయణగిరి, ప్రవీణ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 పదవతరగతి టైటాన్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో, బహుమతులతో, ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు. నల్లబెల్లి గ్రామంలో చదువుకున్న నల్లబెల్లి, ఉప్పరపల్లి, అనంతరం, గ్రామాల పూర్వవిద్యార్థులు గడిచిన 20 ఏళ్ల జ్ఞాపకాలను గుర్తు చేసు కుంటూ అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలక రించుకున్నారు. వివిధ వత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాలలో కలియ తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందో త్సాహాలతో గడిపారు.

ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయులు యూసిఫుద్దిన్, పీఈటి రఘువీర్, దుర్గయ్య, దయాకర్, రత్నం, రమేష్ బాబు, ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు దయాకర్, సతీష్, సంతోష్, దయాకర్, రమేష్, రాంబాబు, రాజు, మహేశ్వరి, రాణి, రమ, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జూట్‌బ్యాగ్‌ల తయారి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళలు జోబ్యాంగుల తయారీ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసు కొని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవలలో భాగంగా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి రైతు వేదికలో డిఆర్‌డిఏ, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉచిత జూట్ బ్యాగ్ ల తయారీ శిక్షణ తరగతులను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహి ళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. జూట్ బ్యాగుల తయారీ మహిళలకు ఎంతో నైపుణ్యం కలిగిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి సంపత్‌రావు, ఎంపీ పీ అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి, సర్పంచ్ రాజు, ఎంపిటిసి ఉమ, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌కన్నా, మార్కెట్ చైర్మన్ స్వామి రాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ అన్నారు. మండలంలోని దౌలత్‌నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్‌చైర్మన్ సుధాకర్‌తో కలిసి గ్రామంలో ఇంటిం టికి వెళ్లి విద్యార్థుల తల్లి దండ్రులను అభ్యర్థించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్యను సుశిక్షితులైన ఉపాధ్యాయులచే అంది స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుండి తొలగించాలని, అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ టిఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడుతూ ప్రపంచంలో దేశ ఖ్యాతిని పెంచి పోషించిన రెజ్లార్లు లైంగిక వేదింపులకు గురికావడం బాధాకరం అన్నారు. రేజ్లార్లు గత నెల రోజులుగా పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జి సంజీవ, ఎం ప్రవీణ్ కుమార్, కే ప్రసాద్, పి లక్ష్మయ్య, మేకల కుమార్,బి.బాబు, వీరాస్వామి, వీరభద్రమ్, అష్మత్ పాష, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని కొమ్మనపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ తేజావత్ వెంకన్న సర్పంచ్ పాడ్యా రమేష్ అన్నారు. మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల కొమ్మనపల్లి ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య ఆధ్వర్యంలో బడిబాటలో భాగంగా నిర్వహించిన ర్యాలీ ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనంతో పాటు ఉచితంగా 2 జతల బట్టలు పాఠ్యపుస్తకాలు ప్రతి విద్యార్థికి అందించడం జరుగుతుందని డిజిటల్ విద్యా విధానంకూడా అమలు చేయడం జరుగుతుందని ఈ సంవత్సరం ప్రత్యేకంగాఉదయం రాగి జావ కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ప్రధానోపాధ్యాయులు యాకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాలను ప్రతీ ఒక్కరు ఉపయోగించుకొని మన ఊరి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి తమ బాధ్యతగా భావించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ లెనిన్, ఉపాధ్యాయులు చాట్ల దామోదర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వైసిపి ఇట్టే శ్యాం సుందర్ రెడ్డి అన్నారు సోమవారం వెళ్లికట్టే గ్రామంలో పర్యావరణం పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 5వ దినోత్సవం రోజున పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని, ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కొరకు ఐక్యరాజ్యసమితి జూన్ 5ను పర్యావరణ దినోత్సవంగా ప్రకటించింది. ఉపాధి హామీ కూలీలతో కలిపి పర్యావరణ పరిరక్షణ, జీవనమనగడలో పర్యావరణం ముఖ్యంగా జల కాలుష్యం వాయు కాలుష్యం లాంటివి సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ తదితర వస్తువులను విరివిరిగా వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోసాని పుష్పలీల ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

మామిడి తోట దగ్ధం - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

ప్రమాదవశాత్తు మామిడి తోట దగ్ధమైన ఘటనలో వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన రావిపాటి నాగమల్లేశ్వరికి చెందిన మామిడి తోటలో తొట ప్రక్కనే భూమి ఉన్న రైతు డబ్బా వెంకటేశ్వర్లు తన భూమిలో పండించిన మొక్కజొన్న బెండ్లను తగలబెడుతుండగ ప్రమాదవశాత్తు మంటలు ఎగిసి పడి నాగమల్లేశ్వరికి చెందిన మామిడి తొటలో చెట్లు, కాయలు కాలిపోయాయి. మామిడి తొట తగులబడటానికి కారణం అయిన వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. కాలిపోయిన మామిడి చెట్లు,మామిడి కాయల విలువ సుమారు లక్ష 40 వేల రూపాయల ఉంటుందని పిర్యాదులో పేర్కొన్నారు.

ఒరిస్సా రైలు ప్రమాద మృతులకు ఘన నివాళి

ప్రజా పంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి రవి

నవతెలంగాణ-తొర్రూరు

గత నాలుగు రోజుల క్రితం ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మత్యువాత పడ్డ సుమారు 300 మందికి జోహార్లు అర్పిస్తూ సోమవారం సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో తొర్రురు బస్టాండు వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రైవేటీకరణ విధానాలతో రైల్వే శాఖ నిర్లక్ష్యంతో ఒరిస్సా రైలు దుర్ఘటన జరిగిందని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వమే వహించాలని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియాగా ఇవ్వటంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నుండి పివైఎల్ జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్, ఐఎఫ్టియు నాయకులు అర్వపల్లి వెంకన్న, పొడ కంటి రామ్మూర్తి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్, ఉపాధ్యక్షుడు బానోత్ శేఖర్ నాయకులు సందీప్ పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలి

జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు. ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ ప్రతి ఒక్కరూ గోనెసంచులను వాడాలన్నారు.ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు ఎం.అశోక్, న్యాయవాదులు శ్రీను, రామకృష్ణ, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని శ్రీ రాజ్య తండా నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి పనులను ప్రారంభించినట్లు ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధిక రమేష్ తెలిపారు. సోమవారం నూతన గ్రామపంచాయతీకి ముగ్గు పోసి పనులు ప్రారంభించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జెడ్పిటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అమ్మానీ మాంగే నాయక్ ఉప సర్పంచ్ స్వరూప విజయ్ వార్డు సభ్యులు సూర్య, సుధా, వీరన్న, కళ, రవీందర్, లక్ష్మి, ఏఈ, ఎర్రయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : డీఈవో రాము

నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందుతుందని పిల్లల తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి జి. రాము కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా స్నేహం స్వేచ్ఛపూరిత, వాతావరణంలో శాస్త్రీయ కత్యాధార బోధన, డిజిటల్ పరికరాలతో సాంకేతిక విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి పథకం కింద లక్షలాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించారన్నారు.ఈకార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ బి.శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, సురేందర్ గుప్తా, హరిబాబు, యాకయ్య, రవీందర్, వీరస్వామి, సీఆర్పీ మురళీమోహన్‌లు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-నర్మెట్ట

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని మచ్చు సర్పంచ్ రమిని శివరాకు, ఖిలాషాపురం శాఖ ఎస్‌బీఐ మేనేజర్ బిల్ల నాగరాజులు అన్నారు. సోమవారం నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బీసీ పాయింట్ వినియోగదారుల సేవా కేంద్రం మచ్చుపహాడ్ గ్రామంలో సర్పంచ్ శివరాజు, ఖిలాషాపురం శాఖ ఎస్‌బీఐ మేనేజర్ బిల్ల నాగరాజు, ప్రారంభించి వారుమాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సున్నా బ్యాలెన్స్ తో అకౌంట్స్, సేవింగ్ అకౌంట్స్, ఆర్డి అకౌంట్స్, నగదు తీసుకునే సౌకర్యం, ఖాతా నుండి వేరే ఖాతాకు నగదు బదిలీ, ఖాతాలో జరిగిన లావాదేవీలు స్టేట్‌మెంట్ సౌకర్యాలు, దేశంలో అన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాలకు, ఇతరబ్యాంకులకు నగదు విత్ డ్రాలు బదిలీ సౌకర్యం, ఈ వినియోగదారుల సేవా కేంద్రం (సీఎస్‌సీ) సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లోక్యతండా సర్పంచ్ కిరణ్ నాయక్, మచ్చుపహాడ్ గ్రామ ఉప సర్పంచ్ కొంపల్లి రాజు, వార్డు సభ్యుడు వేల్పుల రాజు, గుండేటి రాజశేఖర్, నాగపూరి రాజు, అంబేద్కర్, నర్సింహులు గొల్లపల్లి రాజశేఖర్, బైకన్ రంజిత్ కుమార్, లింగం, పంచాయతీ కార్యదర్శి దామెర వంశీ, ప్రవీణ్, రమిని రాజు, శివకుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణం సందర్భంగా ఆయన పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేపించారు.ప్రస్తుతం కాలుష్యం పెరిగిపోతున్నందున పర్యావరణాన్ని పెంపొందించేందుకు అందరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ పోకల జమున, కమిషనర్ జె.రజిత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామంలో చింత నవీన్ మరణించారు. నవీన్ పార్థివదేహాన్ని తెలంగాణ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం నివాళులర్పించి వారికి రూ.5000/-ఆర్థిక సాయం అందించారు.వారికుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, నాగేందర్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, విష్ణు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, చదువు ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు అని అమ్మాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జెల్లా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులు జట్లుగా విడిపోయి విద్యార్థుల ఇండ్లను సందర్శించి, ప్రభుత్వ పాఠశాలలోని వసతులు,విద్యాసౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ... మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్య అద్భుతంగా అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషవల్లి, వీరన్న, శంకర్, రామస్వామి, మహిళ ఉపాధ్యాయులు మంజుల, రాజాబేగం, కళ్యాణి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ భారతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని నినాదాలు చేస్తూ ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ భారతి పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో వాతావరణ కాలుష్యం పెరిగి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. కనుక ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలన్నారు. ఈర్యాలీలో ఐకేపీ ఎపీఎం గుల్లపల్లి శ్రీనివాస్, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతి కార్యదర్శి సుమన్ రెడ్డి, ఐకెపి సిబ్బంది సాంబయ్య, వాసం వీరస్వామి, సారంగపాణి, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణ పరిరక్షణ

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ డిపో వద్ద ర్యాలీ నిర్వహించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని డిపో మేనేజర్ పరిమళ అన్నారు. ప్రపంచమంతా కూడా, ప్లాస్టిక్‌తో నిండుకొని ఉన్నదని, దీనివల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ఒక చెట్టు నాటు, వందేళ్లు జీవించు, సొంత వాహనాలు వద్దు ఆర్టీసీ బస్సు ముద్దు, అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ప్లాస్టిక్‌ని నిషేధించడంలో, ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ బదులు, గోనె సంచులు, క్లాత్‌తో తయారు చేసిన సంచులను, వినియోగించాలన్నారు.ఈకార్యక్రమంలో డిపో సిబ్బంది, రజిత ఎస్‌టిఐ, సమద్, ఏఎంఎఫ్, తిరుమల్‌రావు పాల్గొన్నారు.

సమ్మె విరమించి విధులలో చేరిన వీవోఏలు

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ఐకేపి ఉద్యోగుల సంఘం (సీఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తాత్కాలికంగా సమ్మె విరమించి విధులలో చేరుతూ సమ్మె విరమణ పత్రాన్ని ఎపీఎం డి.సత్యనారాయణకు వివోఏలు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటియూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వీవోఏల సంఘం రాష్ట్ర నాయకులకు రాష్ట్ర మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగా సమ్మెను విరమించి విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్ష,కార్యదర్శులు బి.ఉమా, వినోద, వీరలక్ష్మి, రమా, చంద్రకళ, కల్పన, స్వాతి, జ్యోతి, ఉమా.సరిత, నిరోషా, లక్ష్మీ, స్వప్న, సురేష్,సైదులు తదితరులు ఉన్నారు.

బహుమతులు ప్రధానం చేసిన జెడ్పీ చైర్మన్ కోరం

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన బయ్యారం మండలం కొత్తగూడెం జట్టుకు ప్రథమ భాహుమతి 10,000 రూపాలతో పాటుగా ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన ఇల్లందు మండలం జగదాంబగుంపు జట్టుకు 8,000 రూపాయలతో పాటుగా ట్రోఫీ, తతీయ స్థానంలో నిలిచిన టేకులపల్లి మండలం, ఎర్రాయి గూడెం జట్టుకు 6,000 రూపాయల నగదుతో పాటు ట్రోఫీ, చతుర్ధ స్థానంలో నిలిచిన బయ్యారం మండలం కాచనపల్లి జట్టుకు 4,000 రూపాయల నగదుతో పాటుగా ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు కుమార్తె జన్మదిన సందర్భంగా చిన్నారి నిత్యశ్రీ ని ఆశీర్వదించారు. కాచనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన వార్డు మెంబర్ ఊకె లక్ష్మి కుమారుడు పుల్లయ్య, మనువడు సందీప్ ఇటీవల మతి చెందగా వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ ముడిగా వజ్జయ్య, వెంకటపతి, నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, కూసం రమేష్, రావూరి సతీష్, స్థానిక నాయకులు, క్రీడా పోటీల నిర్వాధకులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ ఘనుపూర్ నియోజకవర్గ కేంద్రంలోని సోమవారం సిరిపురం గార్డెన్స్ నందు జనగామ జిల్లా దిశ కమిటీ సభ్యురాలు, నియోజకవర్గ మహిళ ఇంచార్జ్ ఉడుగుల భాగ్యలక్ష్మి జన్మదినం సందర్భంగా నిర్వహించిన భాగ్యలక్ష్మి జన్మదిన వేడుకలలో తెలంగాణ తొలిమాజీ ఉపముఖ్యమంత్రి , ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా హాజరు కాగా భాగ్యలక్ష్మి ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకోగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేత బర్త్ డే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి భాగ్యలక్ష్మిని ఆశీర్వదించి హదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ, ఎంపీటీసీ సిద్దులు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నియోజకవర్గ వర్కింగ్ కమిటీ చైర్మన్ నాగేందర్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, సోషల్ మీడియా ఇంచార్జి విష్ణు, అధికార ప్రతినిధి బోయిని రాజు, ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ద ఉత్సవాల సందర్భంగా శ్రమదానం

నవతెలంగాణ-మహదేవపూర్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నాల్గవ రోజు సోమవారం మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో శ్రమాధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ మహేష్, సిబ్బంది, ఆలయ అర్చక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై అభినవ్‌కు సన్మానం

నవతెలంగాణ-గణపురం



గణపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ అభినవ్‌ను సోమవారం భూపాలపల్లి ఇల్లందు క్లబ్‌లో సన్మా నించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు సన్మానించ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ఘనంగా అంగన్‌వాడీల 'బడిబాట'



నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలో భాగంగా మహదేవపూర్ మండలంలోని బెగ్లూరు గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రాధిక మాట్లాడుతూ... అంగన్వాడీ సేవలను ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని, సెంటర్ల నుంచి అందే పౌష్టికాహారం పిల్లలకు తల్లులకు వరమని అన్నారు. రెండు సంవత్సరాలు దాటిన పిల్లలని అంగన్వాడి సెంటర్ కు పంపించాలని, రెండున్నర సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు సిలబస్ ప్రకారం విద్యను అందిస్తామని అన్నారు. దీంతోపాటు ఆటపాటల ద్వారా అందించే విద్యతో పిల్లల్లో మానసిక శారీరక సాంఘిక మేధావికాసం కలుగుతుందని అన్నారు. మేరీ లైఫ్‌లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ ఆకుల సమ్మక్క, ఎంపీటీసీ చల్ల పద్మ సూపర్వైజర్ రమాదేవి, కార్యదర్శి దామోదర్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు సరస్వతి, సుజాత, నాగలక్ష్మితోపాటు ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

అన్నారం అంగనవాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-మహాదేవపూర్



మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ మంచి నీళ్ల దుర్గయ్య, సర్పంచ్ వేమనూరు రమ శేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు స్వరూప, శ్రీలత, సుశీల, ఆయాలు, బాలింతలు గర్భిణిలు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



బడిడు పిల్లలను బడుల్లో, మూడేళ్ళు దాటిన చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని మండల సూపర్ వైజర్ సరస్వతి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో బడిబాట, తెలంగాణ దశాబ్ది ఉత్సవ, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రసాన్న కార్యక్రమాలు సర్పంచ్ సుంకరి సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, చిన్నారులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, సూపర్‌వైజర్ మాట్లాడారు మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పిస్తే ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలకు నేర్పించే చదువుతోపాటు శారీరక అభివృద్ధికి ప్రతిరోజు పాలు, గుడ్లు,ఆకు కూరలతో భోజనం పెట్టి పిల్లల బరువులు చూసి వారి పోషణ స్థాయిని తల్లులకు తెలియజేస్తారని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

అధ్వానంగా ప్రధాన రోడ్లు... ఆదమరిస్తే అంతే...

ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల కేంద్రం నుండి చల్లగరిగ మండల పరిధి వరకు ఉన్న ప్రధాన రోడ్డు అధ్వానంగా తయారైంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తున్నారు. గత 3 నెలల క్రితమే అక్కడక్కడ రోడ్డు వర్కులు చేశారు. చేసిన కొద్ది రోజులకే రోడ్డు గుంతలుగా ఏర్పడి ప్రయాణికులకు శాపంగా మారింది. ఆర్ఎంబీ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం, కాంట్రాక్టర్ రోడ్డును ఇష్టా రాజ్యంగా వేయడంతో వేసిన కొద్ది రోజులకే రోడ్లు గుంతల మయం గా మారింది. ఇటీవల ఇసుక లారీలు సైతం ఈ రోడ్డుపై వెళుతుండడంతో గుంతలు మరింత అధ్వానంగా తయారై ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారుతున్న దుస్థితి నెలకొంది. గుం తల్లో పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడిన ఘటనలు ఉన్నాయి. ద్విచక్ర వాహనాలు రైతులు నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం చల్లగరిగ మీదుగా పరకాలకు వెళ్తుంటారు. చిట్యాల మండల కేంద్రం నుండి వెంకట్రావుపల్లి సి తిరుమలపురం చల్లగరిగే గ్రామం నుండి వర్గాలకు వెళ్లే దారి సుమారు 7 కిలోమీటర్ల దూరం అద్వానంగా తయారైంది. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని, ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

3నెలలకే గుంతలు పడ్డాయి



రోడ్డు వేసిన 3 నెలలకే గుంతలుగా ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక లారీలు అధిక లోడుతో వెళ్లడం వల్ల రోడ్డు మరింత ప్రమాదకరంగా మారింది. ఆర్ఎంబీ అధికారులు రోడ్లను మరమ్మతులు చేయాలి. ఇసుక లారీలు పరిమితికి మించి వెళ్లడం తో రోడ్లు మరింత దెబ్బతింటున్నాయి. వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి.

- నేరెళ్ల ఓదెలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు

విద్యుత్ హై వోల్టేజ్‌తో... వినియోగదారుల ఇక్కట్లు

పట్టించుకోని విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో విద్యుత్ హై వోల్టేజ్ సమస్య వెంటాడుతోంది. వినియోగదారుల ఇండ్లలోని కూలర్లు, టీవీలు, ఫ్యాన్లు కాలిపోతున్నాయని మండల కేంద్ర వినియోదారులు ఆరోపిస్తున్నారు. సోమవారం విద్యుత్ వినియోదారులు మాట్లాడుతూ ఆదివారం రాత్రి విద్యుత్ హై వోల్టేజ్ సరఫరా జరిగి తమ ఇండ్లలోని విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయని ఆరోపించారు. నెల రోజుల నుండి విద్యుత్ సమస్యలు అధికంగా అవుతున్నాయని సమయ సందర్భం లేకుండా విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. ఒక్క నెలలో మూడు సార్లు విద్యుత్ పరికరాలు కాలిపోయాయని వాపోయారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. రానున్న వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని అన్నారు. స్థానిక విద్యుత్ అధికారులు అందుబాటులో లేకపోవడం, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లపై పై వారికి పరిజ్ఞానం లేకపోవడంతో ఐవోల్టేజ్ సమస్య తలెత్తుతోందని తెలిపారు. మండల కేంద్ర విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటిపెళ్లి శ్రీనివాస్, చందర్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ బ్రీడింగ్‌తో చేపల పెంపకానికి అనుకూలం

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఫీస్ బ్రిడింగ్ తీయడంతో చేపల పెంపకానికి అనుకూలంగా ఉంటుందని ఉపాది హామీ పథకం ఏపీఓ హరీష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధి పెంజెరువులో ఫిష్ బ్రీడింగ్ పనులను ఏపీఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీఓ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు ఫిష్ బ్రీడింగ్ యొక్క కొలతల.. ఫిష్ బ్రీడింగ్ తీయడం వల్ల చేపల పెంపకంకు అనుకూలంగా ఉంటుందని,అదేవిధంగా ఆ చెరువు యొక్క సారవంతమైన మట్టిని రైతులు పంట పొలాలలో వేసుకుంటే పంట అధిక దిగుబడికి ఎరువుగా ఉపయోగ పడుతుందన్నారు. కూలీలకు పిష్ బ్రిడింగ్ కొలతలపై అవగాహన కల్పించారు. ఫామ్ ఫౌండ్‌లో నీరు నిలువగా ఉండడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఉపాధి కూలి 100 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, మేట్స్ కిష్టయ్య, రమేష్, కూలీలు పాల్గొన్నారు.

చెరువుల పండుగపై అవగాహన సదస్సు

నవతెలంగాణ - కాటారం



కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఊరురా చెరువుల పండుగపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఊరూరా చెరువుల పండుగ ఘనంగా నిర్వహించాలని మండల స్థాయి అధికారులకు, సర్పం చులకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులకు సూచించారు. ఊరూరా చెరువుల పండగ విధివిధానాలను అధికారులకు సూచించారు. ప్ర పంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అధికారులతో, స ర్పంచులు, ఎంపిటిసి లతో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ రాజేష్, ఏవో రామకష్ణ, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, సర్పంచులు బాసాని రఘువీర్, అజ్మీర రఘురాం నాయక్, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

సర్వే చేసిన ప్రతి సెంటు భూమికి పట్టా ఇవ్వాలి

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్

నవతెలంగాణ - ములుగు



పోడు భూముల సర్వేలో భాగంగా సర్వే చేసిన ప్రతి సెంటు భూమికి పట్టా ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు పోడు దరఖాస్తులు ఇచ్చేం దుకు వెళ్లగా అధికారులు తీసుకోలేదు. దీంతో కలెక్టర్ కార్యాలయం ముందు పోడు బాధితులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా గొంది రాజేష్ మాట్లా డుతూ 1990 నుండి పోడు భూమిని సాగు చేసుకుంటున్న వారి భూమిని, అంత కుముందు నుండి సాగుచేసుకుంటున్న వారి భూమిని సర్వే చేసి తుది లిస్టులో పేర్లను తొలగించారని తెలిపారు. బాధితులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే తిరస్కరిస్తున్నారన్నారు. ప్రజావాణిలో పోడు దరఖాస్తు చేసుకోవద్దని సూచనలి వ్వడం సరకాదన్నారు. ఎఫ్ఆర్సి చైర్మన్ ధరకాస్తును పరిశీలించకపోవడం విడ్డూరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా పోడు భూములకి పట్టాలు లేక ఆదివాసీ గిరిజనులు ఎన్నో ఇబ్బందులకి గురయ్యారని ముఖ్యంగా ఫారెస్ట్ అధికారుల నుండి ఎన్నో ఒడిదుడుకులని ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలో, తుది జాబితాలో జరిగిన లోటుపాట్లను సవరించి పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. సర్వే లో కూడా అనేక లోపాలు జరిగాయని అన్నారు. శాటిలైట్ విధానం సవరించేంత వరకు పట్టాలు పంపిణీ చేయవద్దని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊకె ప్రభాకర్, బండ సారయ్య, అల్లెం పాపారావు, మధు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్/మహాదేవపూర్

మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ తర్వాత పాఠశాలలో మౌలిక సదుపాయాలు పేరుతో ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి పనులు చూస్తే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఉందన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో నాణ్యతమైన ప్రమాణాలు లేకుండా పనులు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని పాఠశాలలో ప్రిన్సిపాల్ లు పాఠశాలల చైర్మన్లు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పనుల్లో జరిగిన లోపాలను గుర్తించి అశ్రద్ధ వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి రక్తదానం @30వ సారి

నవతెలంగాణ - ములుగు



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బరిగలపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కొత్తపల్లి పోషన్న-రాజకుమార పెళ్లి రోజు సందర్భంగా సోమవారం 30వ సారి రక్త దానం చేసి, 5 మొక్కలు నాటారు. నల్లగుంట గ్రామంలోని క్రీష్టాలయంలో కొండ్లే కష్ణమూర్తి- ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. తలాసేమియాతో బాధపడుతున్న అమ్మాయికి హన్మకొండ రెడ్ క్రాస్- శివకుమార్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ప్రతి పెళ్లి రోజు, పుట్టినరోజు తదితర ప్రత్యేక రోజుల్లో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణ,రక్త దానంకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్ ఉపాధ్యాయులు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు యాగ ప్రసాదం అందజేత

నవతెలంగాణ- కాటారం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సుదర్శన నరసింహ యాగం ప్రసాదాన్ని ఎమ్మెల్సీ కవితకు కాటారం పిఏసిఎస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి అందజేశారు. హైదరాబాద్‌లోని కవిత స్వగృహంలో సోమవారం యాగ ప్రసాదాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో వర్ధిల్లాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే రోజుల్లో ప్రధాని పదవిని అలంకరించాలని ఆకాంక్షించారు. కాటారం మండల కేంద్రమైన గారేపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో చల్లా నారాయణరెడ్డి సుజాత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన యాగ ప్రసాదాన్ని అందజేశారు.

నేడు తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం

జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ శ్రీనివాస్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో రాష్ట్ర సాధన నుంచి నేటిదాకా పదేండ్లకు చేరుకున్న తరుణములో పారిశ్రామిక, ఐటి రంగంలో ప్రవేశ పెట్టిన పథకాల గురించి, రాబోవు కాలములో పారిశ్రామిక రంగములో మరింత అభివద్ధి దిశగా నడుచుటకు సూచనలు తెలియజేయుటకు ములుగు జిల్లా కలెక్టరు కాన్ఫరెన్సు హాల్లో జూన్ 6 న ఉదయం 11.00 గంటలకు తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం జరపబడునని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. జిల్లా పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక బందాలు, మెప్మా మహిళా సంఘాలు, ఐటీ రంగ సంస్థలు, ఐటీ రంగం లో పని చేసే ఉద్యోగులు,జిల్లాలోని సమస్త అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయలని ఆయన కోరారు.



కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని దుంపల గూడెం 1 అంగన్వాడి సెంటర్లో సోమవారం కిషోర్ బాలికలకు అంగన్వాడి టీచర్ సిహెచ్ దీప ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ కిశోర బాలికలు తీసుకునే ఆహారం వారి ఆరోగ్యం వారి వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ తదితర అంశాలపై పూర్తి శ్రద్ధ కనబర్చాలని అన్నారు. మనం తీసుకునే ఆహారం పోషకాహారం తో సంపూర్ణ ఆరోగ్యం అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా ఇంట్రెస్ట్ తో ఉండాలని అన్నారు. 11 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలు పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య వాణి సరిత ఆశ కార్యకర్త కిశోర బాలికలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మంత్రి రజిత ఇటీవల అనారోగ్యంతో మరణించింది. బీఆర్ఎస్ మంథని నియోజవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు మండల మాజీ ఉపాధ్యక్షుడు కందుగుల రఘుపతి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.2వేలు ఆర్థిక సహాయం చేసి చేయూతనిచ్చారు.

బ్రిడ్జీ నిర్మాణ లోపంతోనే ప్రమాదం

నారా సందీప్ కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి : అంబేడ్కర్, యువజన ప్రజాసంఘాలు

నవతెలంగాణ-మంగపేట



గౌరారాం వాగు బ్రిడ్జీ నిర్మాణంలో ప్రజా రక్షణలేని డిజైనింగ్ ఆర్ అండ్ బీ అధికారుల పర్యవేక్షణాలోపంతోనే ఆదివారం కారు ప్రమాదానికి గురై వాగులో పడి భవష్యత్ ఉన్న నారా సందీప్ మృతి చెందాడని ఆయన మృతికి అధికారులు భాధ్యత వహించి ఆయన కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని అంబేద్కర్, యువజన, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నర్సాపురం బోరు గ్రామంలోని నారా సందీప్ ప్రుత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బాసారికారి హరికృష్ణ, సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ధీగొండ కాంతారావు, క్రరి శ్యాంబాబు, రాజారత్నం, ఎల్పీ.ముత్యాలుల ఆధ్వర్యంలోని బృందం కారు ప్రమాదానికి గురైన బ్రిడ్జి ప్రాంతానికి వెళ్లి ఘటన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరారం వాగుపై నిర్మించిన బ్రిడ్జీ పనితీరు ప్రజల రక్షణను విస్మరించి నర్మించినట్లు అభిప్రాయాన్ని వెల్లడించారు. నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ లకపోవడంతో నామమాత్రంగా నిర్మించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. బ్రిడ్జీ నిర్మాణం అసంపూర్తిగా ఉండడం, రోడ్డు పనులు పూర్తి చేయకుండానే అధికారులు వాహనాల, ప్రజలలు రాకపోకలకు అనుమతించడంతోనే సందీప్ కారు ప్రమాదానికి గురైందని అన్నారు. ఫలితంగా యువకుడు అకాల మరణం చేదాడని ఆరోపించారు. ఇందుకు కారకులైన ఆర్అండ్‌బీ అధికారులు సందీప్ కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అంబేద్కర్, దళిత, యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యాక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్, దళిత, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ములుగులో బహుజన జెండా ఎగేరెస్తాం

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నరేష్‌కుమార్

నవతెలంగాణ - ములుగు



ములుగులో బహుజన జెండా ను ఎగేరెస్తామని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్ అన్నారు.ములుగు జిల్లాలోని వివిధ మండలాల కు చెందిన బిసీ నాయకులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, గడ్డం బిక్షపతి గౌడ్ లతో పాటు బిసీ నాయకులు పలువురు, ములుగు జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీఎస్పీలో చేరారు. వీరికి బీఎస్పీ ముఖ్య మంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎస్పీ అనేది బీసీల పార్టీ అని, బీసీలకు రాబోయే ఎన్నికల్లో 60 -70 ఎంఎల్ఏ సీట్లను ఇచ్చి గెలిపించుకుని, బిసీ జనగణన, 52 శాతం రిజ్వేషన్లు సాధిస్తామని అన్నారు. బీసీల కోసం, అగ్ర వర్ణాల పార్టీలు ఇచ్చే బిసీ డిక్లరేషన్, బంధు పతకాలు కాదని రాజ్యాధికారం కావాలని తెలిపారు. 70 ఎండ్లలో కాంగ్రెస్, బిజెపిలు బీసీలకు అన్యాయం చేశారని, కాన్షీరాం పోరాటం వల్ల విద్యా ఉద్యోగ రిజర్వేషన్లు వచ్చాయని అన్నారు. అందుకే బీసీలు వాస్తవాలు గ్రహించి బీఎస్పీ జెండాపట్టి, బహుజన సామాజిక తెలంగాణ కలను సాకారం చేయడానికి కలిసి వెళ్లాలని పిలుపునిచ్చారు. బీఎస్పీలో చేరిన ప్రతి బిసీ నాయకునికి ఉన్నత స్థాయి హెూదా ఇచ్చి కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి బోట్ల కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ వర్మ అసెంబ్లీ అధ్యక్షుడు ఎంపెల్లీ వీరస్వామి గారు, నాయకులు పవన్ కళ్యాణ్, శ్రీకాంత్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజినీర్‌ను కలిసిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ మురళీధర్‌రావును ములుగు ఎమ్మెల్యే సీతక్క సోమవారం హైదరాబాద్ లో కలిసి లేఖ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు నియోజక వర్గం లోని కొత్త గూడ గంగారాం మండలాల ప్రజలు సాగు నీరు లేక పంటలు పండక కరువు కోరల్లో కొట్టు మిట్టుడుతున్న పరిస్థితి ఉందని అన్నారు. తలాపునే గోదావరి ఉన్న తమ ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వడం లేదని అన్నారు. కొత్త గూడ, గంగారాం మండలాలకు సాగు నీరు,తాగు నీరు అందించేందుకు పాకాల చెరువులో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మురళీధర్‌రావ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మొక్కలు నాటిన వైద్యులు, సిబ్బంది

నవతెలంగాణ- ములుగు



పర్యావరణ దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ అధ్వర్యంలో సోమవారం ఔషాద ప్లాంట్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ మొక్కలు నీడ ఇవ్వడమే కాకుండా మంచి ఆక్సిజెన్ ఇస్తూ మానవులకు ఉపయోగంగా ఉంటాయన్నారు. కాలుష్యం నివారిస్తాయని, పర్యావరణ సమాతుల్యాన్ని కాపాడు తయాని అన్నారు. పుట్టినరోజు,పెండ్లి రోజు తదితర రోజుల్లో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటాలని అన్నారు. వైద్యులు డాక్టర్ రఘు,డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ సుజిత్,డాక్టర్ వినయ్, నర్సింగ్ సూపర్డెంట్ ఆరోగ్య మేరీ, సరోజినీ దేవి,హెడ్ నర్సులు రాధ, పద్మావతి, ఆఫీస్ స్టాఫ్ ఉదయ్ రెడ్డి, స్టాఫ్ నర్సులు, ప్యారామెడికల్ సిబంది, ఎంఎన్ఓలు, శానిటేషను సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన న్యాయమూర్తులు

రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల సూచన మేరకు సోమవారం ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినో త్సవంలో భాగంగా ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివి పి లలితా శివజ్యోతి హాజరై కార్యక్రమం ప్రారంభించారు. న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి మాధవి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి రామ మోహన్ రెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి జే సౌఖ్యమేకల మహేందర్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, న్యాయవాదులు ఎమ్ వినయ్‌కుమార్, బి చంద్రయ్య, ములుగు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి రవీందర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు



భావితరాల భవిష్యత్తుకు కోసం ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన కొత్త పెళ్ళి జంటలకు మ్యారేజ్ సర్టిఫికెట్‌తో పాటు మొక్కలు అంద జేశారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక జీవన విధానంలో చెట్లను నరకడం,ప్లాస్టిక్ వాడకం వలన కాలుష్యంతో అనారో గ్యాల భారిన పడుతున్నామని, ఇలానే కొనసాగితే మానవ మనుగడే కనుమ రుగవుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా భావించ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావాలని అన్నారు.

ఇంటింటా బడిబాట ప్రచారం చేపట్టాలి

నవతెలంగాణ-వాజేడు



బడిబాట కార్యక్రమాన్ని రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలనీ జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం విద్యాశాఖ జూన్ 3 నుండీ జూన్ 9 వరకు చేపట్టిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి కోరారు. సోమవారం వాజేడు మండలంలో పూసూరు, అరుణాచలపురం, కొప్పు సూరు,మొరుమూరు, బిజినే పల్లి గ్రామాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకతలను వివరించారు. వారం రోజుల పాటు ఉపాధ్యాయులు తమ ఆవాస ప్రాంతం లో ఇంటింటి ప్రచారం చేస్తూ బడి వయసు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని సూచించారు.పాఠశాలల ప్రారంభం నాటికి ప్రతీ విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి వేంకటేశ్వర రావు,నోడల్ అధికారి స్వరూప్ సింగ్,ఉపాధ్యాయులు జానకి రావు, జయందర్, రాంబాబు, రాజేశ్, బావ్ సింగ్, సిఆర్పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని 46 డివిజన్ కార్పొరేటర్ మునిగల సరోజన కరుణాకర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గత మూడు రోజులుగా మడికొండ డంపింగ్ యార్డ్ లో మంటలు అంటుకొని పొగ మడికొండ, రాంపూర్ ను కమ్మివేస్తుందని, సమస్య కు శాశ్వత పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. కమీషనర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్, మునిగాలా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి నేతల పరామర్శ



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన నల్లబెల్లి మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి మాతమూర్తి బానోతు గోమ్లీ అనారోగ్యంతో మతి చెదగా సోమవారం దశదినకర్మ నిర్వహించగా ఈ కార్యక్రమానికి నఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్ రావు, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ బాధ్యులు, ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని లింగాపురంలో బాలవికాస సంస్థ సహకారంతో మూడు బోరింగ్ పంపు పనులను స్థానిక సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల నీటి అవసరాల కోసం పోచమ్మ దేవాలయం సమీపంలో మరియు యాదవ కాలనీ తోపాటు మేఘ్య తండాలో గ్రామ ప్రజల నీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండాలని బాలవికాస సంస్థ సహాయ సహకారాలతో బోర్లలో నీరు పుష్కలంగా పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత,వార్డ్ మెంబెర్స్ దుంకదువ సంధ్య,మచ్చిక రమాదేవి,యాదనాల కొంరమ్మ,చిన్నాల విజయ,మేరుగు శంకర్‌లింగం,అజ్మీర శ్రీను,మాజీ సర్పంచ్ మేరుగు లక్ష్మి యాకయ్య,మచ్చిక కుమారస్వామి,ఎలుగోయ అశోక్‌లు పాల్గొన్నారు.

భావి తరాలను కాపాడుకోవాలి

నవతెలంగాణ-హన్మకొండ

సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నక్కల గుట్టలోని కాకతీయ హరితలో జరుగుతున్న యోగ శిక్షణ శిబిరంలో భాగంగా యోగా సాధకులు అందరూ కలిసి పండ్ల మొక్కలను నాటడం జరిగిందని ప్రముఖ యోగ గురువు పోషాల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం వల్ల భావితరాలు బాగుంటాయన్నారు. ప్రజ లందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని యోగా సాధకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో వరంగల్ జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఇందిరా, శ్రీనివాస రావు, హరి, చిరంజీవి సాయిలు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని వసంతపూర్ గ్రామంలో కూతురు తన తండ్రికి తలకొరివి పెట్టి వంశోద్ధారకుడి బాధ్యతలను నెరవేర్చగా, చూపరులను కంటతడి పెట్టారు. వివరాల్లోకి వెళితే వసంతపూర్‌కు చెందిన రైతు కూతురు విద్యాసాగర్‌రెడ్డి (60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించాడు. అతనికి భార్య బుచ్చక్క, కుమార్తెలు వర్షిత, మేఘన ఉన్నారు. కుమారులు లేకపోవడంతో పెద్దకూతురు వర్షిత తండ్రికి తలకొరివి పెట్టి, దహన సంస్కారాలు నిర్వహించింది. రైతు విద్యాసాగర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పశువులకు నాణ్యమైన పశుగ్రాసం అందించాలి

ఎస్సీ న్యూట్రీషన్ ప్రొఫెసర్ సెంథిలరసు సుందరం

నవతెలంగాణ-హసన్‌పర్తి

పశువులకు నాణ్యమైన పశుగ్రాసాన్ని అందించి అధిక దిగుబడులు పొందవచ్చని ఎడిన్‌బర్గ్ నేపియర్ విశ్వవిద్యాలయం ఎస్సీ న్యూట్రీషన్ సెంథిలరసు సుందరం అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోఎడిన్‌బర్గ్ నేపియర్ విశ్వవిద్యాలయం ఎస్సీ న్యూట్రిషన్ ప్రొఫెసర్ సెంథిలరసు సుందరం, స్టీవ్ చాప్‌మన్ మాట్లాడారు. స్టడీలిటిక్స్ ల్యాబ్స్ లిమిటెడ్, భారతదేశం యూకే, భారతీయ విశ్వవిద్యాలయాలతో పాటు ప్రముఖ పశుగ్రాస తయారీ సంస్థ ఎస్సీ న్యూట్రిషన్ లిమిటెడ్ యూకేతో కలిసి పనిచేయడానికి యూకే-భారత్ సహకారాన్ని ప్రారంభించిందన్నారు. పాల దిగుబడిని పెంచడానికి, జంతువుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఎస్సీ న్యూట్రిషన్ లిమిటెడ్ సహకారంతో స్టడిలిటిక్స్ ల్యాబ్స్ లిమిటెడ్ నాణ్యమైన ఆవు, గేదెల మేతను సిద్ధం చేసిందన్నారు. ఎడిన్ బర్గ్ విశ్వవిద్యాలయం ఈ సహకారాన్ని ప్రారంభించడానికి 5 జూన్ 2023న స్టడీలిటిక్స్ లిమిటెడ్, వరంగల్‌ని సందర్శించి ఈ రంగంలోకి కొత్త పశుగ్రాసాన్ని సిద్ధం చేసి ప్రారంభించిందన్నారు. యూకే-ఇండియా ప్రోగ్రాం భారతదేశంలోని వ్యవసాయ అవసరాలను తీర్చడానికి యూనివర్సిటీ ఆఫ్ ఎక్సటర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ (ఐఐటీఎం), చెన్నై, ఎడిన్‌బర్గ్ నేపియర్ యూనివర్సిటీ, ఎడిన్‌బర్గ్‌లతో కొనసాగుతున్న ఇంపాక్ట్ యాక్సిలరేషన్ ఖాతా (ఐఏఏ)లో భాగమన్నారు. ఐఏఏ ప్రాజెక్టుకు ప్రొఫెసర్ తపస్ మల్లిక్, యూనివర్సిటీ ఆఫ్ ఎక్సెటర్, ప్రొఫెసర్ శ్రీనివాస్ కె రెడ్డి, ఐఐటీఎం నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలి

ఈదురు గాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభం

పట్టించుకోని విద్యుత్ అధికారులు





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తిలో ఇటీవల ఈదురు గాలులతో తాటిచెట్టు విరిగి విద్యుత్ స్థంబం పడింది. దీంతో పెంబర్తి శివారులో వ్యవసాయ భూములకు సరఫరా అయ్యే విద్యుత్ పూర్తిగా నిలిచిపోయింది. కాలం నెత్తిమీ దకు వస్తున్న నేపథ్యంలో శివారు వ్యవసాయ రైతులు వరినారు వేసుకొని భూమిని చదును చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే విద్యు త్ సరఫరా నిలిచిపోయి మడులకు నీరు పెట్ట లేక రైతుల వస్తలు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు కాలం సహకరించక మరో వైపు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు నష్టపోతున్నా సంబందిత అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు. గత నెల రోజులు గా ఈదురు గాలులకు తాడిచెట్టు విద్యుత్ స్తంబం పడి విద్యుత్ సరఫరా నిలిచిపో యిందని సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయిం దని కాలం నెత్తిమీదకు వస్తున్నా వ్యవసాయం ముందుకు సాగక రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నాగారం సబ్‌స్టే షన్ పరిధి పెంబర్తి వ్యవసాయ భూముల వద్ద నేలకొరిగిన విద్యుత్ స్తంబాన్ని తొలగించి, విద్యుత్ తీగలను సరిచేసి రైతులకు విద్యుత్ సరఫరా అందించాలని కోరుతున్నారు.

సీఎం సారు మీకు మా గోడు పట్టించుకోరూ...!?

చైల్డ్ లైన్ ఉద్యోగుల ఆవేదన

నవతెలంగాణ-పర్వతగిరి

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఫండింగ్ తోటి చైల్డ్ లైన్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో అన్ని రాష్ట్రాల పరిధిలో జిల్లాలలో ఎన్జీవోల ద్వారా చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేసింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ చైల్డ్ లైన్ ఇండియా ఫౌండేషన్ ద్వారా కాకుండా రాష్ట్రాలకు అప్పజెప్పింది. తెలంగాణ ప్రభుత్వం అదేవిధంగా ఇతర రాష్ట్రాలు అన్నీ కూడా రాష్ట్ర పరిధిలో మిషన్ వాత్సల్య గైడ్ లైన్స్‌లో భాగంగా రాష్ట్రాలు తీసుకున్నాయి.మహిళా శిశు సంక్షేమ కమిషనర్ భారతి హెూళికేరి అవుట్సోర్సింగ్ విధానంలో ప్రస్తుతం ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందిని తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు 24/5/2023న ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదే పక్క ఆంధ్రప్రదేశ్‌లో నోటిఫికేషన్ ఇచ్చారు. మేము గతంలో తక్కువ వేతనంతో కష్టాలు అనుభవించి ఊరూరా తిరిగి కరపత్రాలు పంచుతూ బాల హక్కులను కాపాడుతూ, అవగాహన క్యాంపులు పెడుతూ, వాల్ బోర్డ్స్ రాస్తూ తెలియపరచడం జరిగింది. గత సంవత్సరం అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేస్తూ 112లో కలుపుతామని రాష్ట్రాలకు ఆర్డర్లు ఇవ్వటం జరిగింది. చైల్డ్ లైన్ ఇండియా ఫౌండేషన్ వారు కూడా ఎన్‌జిఓలకు బడ్జెట్ మార్చి తర్వాత క్లోజ్ అని ఆర్డర్లు ఇచ్చాయి. స్థానికత ఆధారం లేకుండా కూడా కొన్ని ఎన్‌జిఓలు వారిని తీసుకోవడం జరిగింది.

ఇప్పుడు అదే సిబ్బందిని యథావిధిగా కొనసాగిస్తే గతంలో 3 నుండి 10 సవంత్సరాలు పని చేసి ఎంఎస్‌డబ్ల్యూ చదివిన వారు అందరూ నష్టపోతారు. కావున జిల్లా కలెక్టర్లు, మహిళా శిశు సంక్షేమ కమిషనర్ దీనిపైన సరైన విధంగా మీరు నిర్ణయం తీసుకోవాలని, గత 5 నుండి 10సంవత్సరాల నుండి పని చేస్తున్నటువంటి మేము ఎంఎస్‌డబ్ల్యూలు చదివి చైల్డ్‌లైన్ వృత్తిలో భాగంగా అనారోగ్యం పాలయ్యామని, చైల్డ్ హెల్ప్‌లు సిబ్బంది అందరి సమస్యగా భావించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరుకుతున్నారు.

సీఎం కేసీఆర్ విజన్‌తోనే విద్యుత్ వెలుగులు





కేంద్ర సంస్కరణలు పెను ప్రమాదం...రైతులు తిప్పికొట్టాలి

దశాబ్ది ఉత్సవాలలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

సీఎం కేసీఆర్ విజన్‌తో తెలంగాణ రాష్ట్రంలో 24గంటల పాటు విద్యుత్ వెలుగులు నిండుకున్నాయని ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి అన్నారు. తె లంగాణ దశాబ్ది ఉత్సవాలలో సోమవారం పట్టణం లోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎన్పీడీసీఎల్ ఆధ్వ ర్యంలో విద్యుత్ ఉత్సవాలు నిర్వహించారు. డీఈ ఎన్.సదానందం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తె లంగాణ ప్రాంతం చిమ్మటి చీకట్లో మగ్గేదని, ఎప్పుడు వస్తుందో తెలియని కరెంట్ కోసం రాత్రి వేళల్లో బావుల వద్దకు వెళ్లిన రైతులు ప్రమాదా భారిన పడి మృత్యువాతపడిన సంఘటనలు కండ్లమందే ఇంకా కదులాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక ఉద్యమ నాయకుడే ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సీఎం కేసీఆర్ కొద్ది రోజుల్లోనే వేగవంతమైన చర్యలు చేపట్టి 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా అందించారని తెలిపారు.

ఈ దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు కరెంట్ కష్టాలు ఉండొద్దని ఆకొన్నాళ్లకే 24 గంటల సరఫరాకు అంకురార్పణ చేసి విద్యుత్ రంగంలో కొ త్త శకానికి శ్రీకారం చుట్టారన్నారు.

పరిశ్ర మలు, చేతివృత్తులవారికి విద్యుత్ అందించి ఉత్పాదకాన్ని రెట్టింపు చేశారని తెలిపారు. విద్యుత్‌సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలి చిందన్నారు. నియోజక వర్గంలో 13 సబ్‌స్టేషన్‌లు ఉండగా 14 సబ్‌స్టేషన్‌ల ను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యు త్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. ఐపీడీఎస్ పథకం ద్వారా పట్టణంలో ప్రతి వీధిలో విద్యుత్ స్థంభాలు వేసి ఏర్పాటు చేశామని, రూ.10 కోట్లతో ఊరూరా వాడవాడనా అదనపులైన్‌లు వేసి కొత్త ట్రాన్స్‌ఫర్మర్లతో మెరుగైనా విద్యుత్‌ను అందిస్తున్నా మని చెప్పారు. మరో మూడు సబ్ స్టేషన్‌లను కూడా త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

24/7 విద్యుత్ సరఫరా అద్భుతం : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

తెలంగాణ రాష్ట్రంలో 24/7 విద్యుత్ సరఫరా అద్భుతమని ప్రభుత్వ పనితీరుకు నిదర్శమని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. వ్యవసాయం, పరిశ్రమలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. జిల్లాలో 2వేల దోబిగాట్‌లు, లాండ్రీ షాపులకు, పవర్‌లూమ్స్‌కు విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 100 యూనిట్‌ల విద్యుత్‌ను సబ్సిడీపై ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే విద్యుత్ రంగంలో అనేక మార్పులు తీసుకరావడం ప్రభుత్వం, విద్యుత్ రంగంలోని అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు.

ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇటీవల వడగండ్ల వానలకు విద్యుత్ ప్రమాదాలతో మృతి చెందిన పశువులపై బాధిత రైతులకు నష్టపరిహారం చెక్కులను అందజేశారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ రాంమూర్తి, ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, విద్యుత్ వినియోగదారులు, ఎన్పీడీసీఎల్ ఏడీఏ అమ్మ తదితర ఏఈ, సబ్ ఇంజనీర్లు, సీబ్బంది పాల్గొన్నారు.

దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా ..?



చేతులు మారుతున్న లావుని పట్టా

మ్యాపులోనే ప్లాట్లమ్మకాలు

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వ్యవసాయ భూములు ధరలు ఆకాశాన్ని తాకడంతో భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ లక్షలాది రూపాయలకు భూములు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. భూ కబ్జాదారులు యధేచ్ఛగా వ్యవసాయ భూములలో మొరంమట్టి పోయించి లోలెవెల్ బ్రిడ్జినే సగం వరకు హద్దురాళ్ళు వేసి విక్రయాలు చేపడుతున్నారు. సర్వేనెంబర్ 191లో లావని పట్టా, ప్రభుత్వ భూములను విక్రయిస్తూ లక్షల లాభాలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఓవైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. మండలంలో పాత ముగ్ధంపురంలో ఆర్‌అండ్‌బి రోడ్డు లో లెవెల్ బ్రిడ్జ్‌వద్ద సర్వే నెంబర్ 191లో 20 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి సర్వే నెంబర్ లోనే 20 గుంటల లావని పట్టా భూమి ఉంది, ప్రభుత్వ భూమి పట్ట భూమిని సగంలో లెవెల్ బ్రిడ్జి వద్ద నున్న కాలువను కలుపుకొని కొందరు చోట మోట నాయకుల మద్దతుతో గ్రామపంచాయతీలో ఎలాంటి పర్మిషన్లు లేకుండానే హద్దురాళ్ళు పాతి వెంచరు ఏర్పాటు చేసుకొని అధిక రేట్లకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కబ్జాదారులు యధేచ్ఛగా కబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడంలో అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడి ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ ఆటస్థలమును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : సునీల్ కుమార్, ఎంపిఓ

ఆ భూములలో వెంచర్ వేసింది మా దష్టికి వచ్చింది , నాల పర్మిషన్, లేఅవుట్, గ్రామపంచాయతీ పర్మిషన్లు లేవని సర్టిఫికెట్లు వారం రోజుల్లో ఇస్తామన్నారు. కానీ ఇంతవరకు ఇవ్వలేదు, విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకొని ఆ స్థలంలో బోర్డు పెడతాం.

భూస్వామి నుంచి అసైండ్ భూమిని స్వాధీనం చేసుకోవాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా





నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని కాకతీయ నగర్‌లోని 601/1లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలని, భూస్వామికి అసైండ్ చేసిన భూమిని స్వాధీనం చేసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య డిమాండ్ చేశారు.సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని సర్వే నెంబర్ 601/1 ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని రెండున్నర యేండ్లగా పోరాటం చేస్తుండగా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. భైరబోయిన వెంకటయ్యకు ప్రభుత్వం 25 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా అసైండ్ చేసి అప్పగించడం దుర్మార్గమన్నారు. పేదలకు జానెడు జాగకు పట్టాలు ఇవ్వడానికి అధికారులకు మనుసొప్పడం లేదని అదే భూములు ఉన్న వారికి పదుల కొద్ది ఎకరాలను అప్పగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

25 ఎకరాల అసైండ్ చేసిన భూమిని వెంకటయ్య అతని వారసుల పేరిట పట్టాలు చేయడం చట్ట విరుద్ధమేనన్నారు. ఇటివల ఇట్టి భూములను ఇతరులకు విక్రయించి కోట్లను మూటకట్టుకుంటున్నారని తెలిపారు. వెంటనే అధికారులు విచారణ చేపట్టి అక్రమంగా అసైండ్ చేసిన 25 ఎకరాల భూమిని పీవోటీ యాక్టు ప్రకారం స్వాధీనంచేసుకొని పేదలకు, లేదా ప్రభుత్వ అవసరాలకు అప్పగించాలన్నారు. పీవోటీ యాక్టును దుర్వినియోగం చేసిన వెంకటయ్యపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా 601/2 సర్వే నెంబర్‌లో భౌతికంగా భూమి లేదు అని అధికారులు నిర్ధారించినప్పటికీ తప్పుడు ఆధారాలు సృష్టించి అధి కారులను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇదే సర్వే నెంబర్ పేరిట పక్కనే ఉన్న సర్వే నెంబర్ 601/1లోని ప్రభుత్వ భూమిని కాజేయడానికి యత్నిస్తున్నాడన్నారు. ఇదిలా ఉంటే పట్టణంలో అర్హులైన పేదలకు ప్రభుత్వం ఈ తొమ్మిదేండ్లలో ఏ ఒక్కరికి ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చింది లేదన్నారు. పట్టణంలో వందలాది మంది ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఇక్కట్ల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పట్టణంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలన్నారు. వెంటనే ఈ సమస్యలపై స్పందించకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, ఇప్ప సతీష్, ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ల స్వప్న, జగన్నాధం కార్తీక్, తాళ్లపెల్లి ప్రవళిక, ఈ.బాబు, ఇంద్ర, నాగమణి, లక్ష్మి, యాకలక్ష్మి పాల్గొన్నారు.

గర్భిణీలకు సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం గర్భిణీలకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలోని భోజనం చేయాలని, ఆహారంలో ఆకు కూరలు, కోడిగుడ్డుతో పాటు పాలు తీసుకోవాలని, దీంతో తల్లి, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. రక్తహీనత రాకుండా ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రత్నమాల, శ్వేత, కవిత, ఆశా కార్యకర్త కవిత, గర్భిణీలు పాల్గొన్నారు.

నడికుడ : మండలంలోని కౌకొండ, రాయపర్తి, వరికోల్, నడికూడ అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళలకు సామూహిక శ్రీమంతాలు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు రావుల సరిత, సాధు నిర్మల, మేకల రమేష్, ఎంపిటిసి పర్నేం శ్రీలత, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు నారగాని అనిత, దుప్పటి సంపూర్ణ, దుప్పటి కళావతి, దుప్పటి వినోద, అరుణ, కామ్రూన్, రజిత, స్వరూప వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు సరైన పౌష్టికాహారం అందుతుందని ఆత్మకూరు మండల ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షుడు అర్షం వరుణ్ గాంధీ అన్నారు. సోమవారం నీరుకుళ్ళ గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన సముహిక సీమంతం కార్యక్రమంలో పాల్గొని నిరుపేద గర్భిణీలకు పండ్లు, నలుగురి గర్భిణీలకు ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత తక్కువగా ఉన్న గర్భిణీలకు న్యూట్రీషన్ కీట్లు అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్ వాడిలో పిల్లలకి నాణ్యమైన పౌష్టికాహారం తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకుళ్ళ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సాంబమూర్తి, అంగన్ వాడి టీచర్లు అరుణ, సుమలత, బుజమ్మ, రామ, మనెమ్మ, అయాలు, తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్ ను వెంటనే అరెస్టు చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయడం తోపాటు మహిళా రెజ్లర్లపై ఢిల్లీ పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సంయుక్తకిసాన్‌మోర్చా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రైతు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో పాల్గొన్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని మహిళా రెజ్లర్లపై ఢిల్లీ పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేశారు.గత నెల 28వ తేదీన నూతన పార్లమెంటు ప్రారంభోత్సవ సమయంలో, తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లపై జరిపిన దాడి మోడీ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఎంతో ప్రపంచానికి తెలియజేసిందన్నారు పైగా బ్రిజ్ భూషణ్ తమ పార్టీ పార్లమెంటు సభ్యుడు అయినందున మహిళా రెజ్లర్లకు వ్యతిరేకంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు దుష్ప్రచారం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వారికి వత్తాసు పలుకుతున్నదని నాయకులు ఆరోపించారు మహిళలంటే గౌరవం అన్న ప్రధాని తమ పార్టీ ఎంపీ మైనర్ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతుంటే మోడీ ప్రభుత్వం ఇచ్చిన బేటి బచావో నినాదానికి ఏమీ అర్థం ఉందని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రై తుసంఘాలనాయకులు రాచర్ల బాలరాజు, వీరగోని శంకరయ్య, సోమిడి శ్రీని వాస్, వళ్ళందాస్ కుమార్, చిర్ర సూరి, ఇనుముల కష్ణ, హంసల్ రెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యుత్తమ విద్యుత్ సేవల్లో తెలంగాణ ఆదర్శం

జిల్లా చీఫ్ ఇంజనీర్ మోహన్ రావు



నవతెలంగాణ-పరకాల

దేశంలో 24 గంటలు అత్యుత్తమమైన నిరంతరం విద్యుత్ సేవలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని జిల్లా చీఫ్ ఇంజనీర్ మోహన్‌రావు అన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యు త్ ప్రగతి ఉత్సవ సభ కార్యక్రమాన్ని జిల్లా విద్యుత్ అధికారి సాంబరెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా జిల్లాచీఫ్ అధికారి మోహన్‌రారావు, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తె లంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కరెంటు తీవ్రంగా లోటుగా ఉండే దని కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదు అని రైతులు, పరిశ్రమదారులు ఎదురు చూసేవారన్నారు. నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చి 10ఏళ్లు కావస్తున్న సందర్భంలో మొదటి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో కెసిఆర్ ప్రమాణ స్వీకారం చేశాక 24 గంటల నిరంతర కరెంటుపై సంతకం చేయడం రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ ను అందించడంతో నేడు పరిశ్రమ దారులు, రైతులు వ్యాపారస్తులు తోషంగా ఉంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషు ,మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్‌చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ సారంగపాణి, జెడ్పీటీసీ లు వార్డ్ కౌన్సిలర్లు ,విజన్ పరిధిలోని అన్ని మండలాల ఎంపీపీలు, ఎంపిటిసిలు సర్పంచులు, అధికారులు,పరిశ్రమదారులు, వ్యాపారస్తులు, సుమారు వెయ్యి మంది పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణ జర్నలిస్ట్‌లు ఐక్యంగా ఉండాలి



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ విశ్వ బ్రాహ్మణ జర్నలిస్ట్ లు అభివద్ధి , సంక్షేమ కార్యక్రమాలలో అందరు ఐక్యమత్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జర్నలిస్ట్ తూములూరి సత్యనారాయణ అన్నారు. విశ్వ బ్రాహ్మణ జర్నలిస్ట్ ముత్తోజు రాము ఆధ్వర్యంలో శనివారం హన్మకొండ వడ్డేపల్లిలోని శ్రీ మాత మినీ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాహక సమావేశ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూవిశ్వ బ్రాహ్మణ జర్నలిస్ట్‌లు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని ప్రతిఒక్కరు ఐక్యత గా ఉండి అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. విద్య, వైద్యం,హౌసింగ్ సొసైటీ గురించి ప్రభుత్వం దృష్టి తీసుకెళ్ళి కృషిచేస్తామన్నారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షుడుగా ముత్తోజు రాము, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిద్దోజు రాకేష్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విశ్వ బ్రాహ్మణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంచోజు సత్యనారాయణ,మాహబూ బాబాద్ జిల్లా అధ్యక్షుడు గుండోజు శ్రీనివాస్,జనగామ జిల్లాఅధ్యక్షుడు తంగేళ్ళపల్లి మహేశ్వరచారి, సీనియర్ జర్నలిస్ట్ వరంగల్ ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ పొడిశెట్టి విష్ణు వర్ధన్, వీడియో జర్నలిస్ట్ మీడియా అడ్వైసర్ కిరణ్ చారి,వీడియో జర్నలిస్ట్ హరి , స్పాట్ వాయిస్ డెస్క్ జర్నలిస్ట్ సలెంద్ర రవీందర్,పీపుల్స్ డైరీ డెస్క్ జర్నలిస్ట్ కష్ణకార్,అక్షర శక్తి ఎడిటర్ సర్వేశ్వర్,శంగారపు భాస్కర్,ఉమ్మడి వరంగల్ విశ్వ బ్రాహ్మణ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనకు ఏర్పాట్లు

నవతెలంగాణ-దామెర

మండలంలోని దుర్గంపేట ఎస్ఎస్ఆర్ వద్ద పరకాల శాసనస భ్యులు చల్ల ధర్మారెడ్డి కూతురు జాహ్నవి వివాహ రిసెప్షన్‌కి ఈ నెల 7న ఉన్నందున మంత్రి తారక రామారావు వస్తున్న సందర్భంగా హెలిపాడు ఏర్పాట్లను పరకాల ఏసీపీ శివరామయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ సి నాగేంద్ర బాబు, సీఐ కిషన్, సీఐ కుమార్, కేశవరెడ్డి, ఎస్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రతిభ అవార్డులు అందుకున్న అరవింద్, నక్షత్ర



నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరం హన్మకొండ, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డుల కార్యక్రమంలో నడికూడ మండల టాపర్లుగా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడికూడకు చెందిన అరవింద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తికి చెందిన నక్షత్ర జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై చేతుల మీదుగా ప్రతిభ పురస్కార్ అవార్డులను అందుకున్నారు. అలాగే 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 100శాతం సాధించిన నడికూడ జెడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ హెచ్ఎం నరసయ్యని డీఈఓ అబ్దుల్ హై సన్మానించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మేడిపల్లి పట్టాభి, నామాని సాంబయ్య, మండల విద్యాశాఖ అధికారిని రమాదేవి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నడికూడ పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు గౌరిశెట్టి శ్రీధర్, అచ్చ సుదర్శన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో రైతుకు గాయాలు, దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో సోమవారం విద్యుత్ దినోత్సవం జరుపుకుంటున్న విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి రైతుకు తీవ్ర గాయాలు కాగా, దుక్కిటేద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని రాయపర్తిలో చోటు చేసుకుంది. గ్రామ సర్పంచ్ అలాగే రైతు తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి గ్రామానికి చెందిన కోరెం రాజరెడ్డి, తన ఎద్దులను తీసుకొని తన వ్యవసాయ భూమిలో అచ్చుతోలె క్రమంలో వ్యవసాయ భూమిలో వేలాడుతున్న 11 కెవి వైర్లు తాకడంతో రైతుకు గాయాలై దుక్కిటేద్దు అక్కడికక్కడే మృత్యువాత పడింది. విద్యు త్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న తమ వ్యవసాయ భూమిపై వైర్లు సరి చేయలేదని రైతు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు రైతుకు నష్టపరిహారం చెల్లించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు. సంఘటన తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అతనికి ధైర్యం చెప్పి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

క్రీడలతోనే నైపుణ్యాల మెరుగుదల : ఎమ్మెల్యే

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రామీణ, పట్టణప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో అవసరమని వర్ధన్నపేట ఎ మ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలం కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో 45 రోజుల పాటు జరిగిన ఫ్రీ సమ్మర్ ముగింపు బాక్సింగ్ కొచింగ్‌కు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు పెద్దమ్మ నర్సింహారాములు, స్వామిచరణ్, పార్థసారథి, కోచ్ నరేంద్రదేవ్, ఎంపీపీ కేతపాక సునీత రాజు,జడ్పీటీసీ రేనుకుంట్ల సునీత ప్రసాద్, ఆత్మ హన్మకొండ జిల్లా చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు బిళ్ళ ఉదయ్ రెడ్డి,జక్కు రమేష్ గౌడ్, మండల రైతు బంధు కో ఆర్డినెటర్ అంచూరి విజయ్, మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పెసరు శ్రీనివాస్ రెడ్డి, హసనపర్తి డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు చకిలం రాజేశ్వర్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, నాయకులు పిట్టల కుమారస్వామి, పథ్విరాజ్, పెద్దమ్మ రమేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలుపట్టాలు తప్పిన ప్రమాదంలో మరణించిన వారికి, క్షతగాత్రులకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలయూత్ అధ్యక్షులు సాదునాగరాజు, నిమ్మల రమేష్,మారపల్లి రాజు, మారపల్లి పీటర్, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సో మవారం కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలోమృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు.